జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 30 | హైదరాబాద్, ఏప్రిల్ 17 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## మధ్యవర్తిత్వ ప్రక్రియ ఉభయపక్షాలకు

# ఉపయోగకరంగా సాగాలి

### ఇండియా మీడియేషన్ కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ



హైదరాబాద్: ప్రస్తుత కాలంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యం క్రమంగా పెరుగుతున్నదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. మధ్యవర్తిత్వం వల్ల ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ తప్పుంతుందన్నారు. హైదరాబాద్ ఐఏఎంసీలో జరుగుతున్న ఇండియా మీడియేషన్ డే కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమ కోహ్లి, సింగపూర్ అంతర్జాతీయ మీడియేషన్ సెంటర్ చైర్మన్ జార్జ్ లిమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. మొదటి ఇండియా మీడియేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీడియేషన్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. మధ్యవర్తిత్వం అనేది మన పురాణాల కాలంలోనూ ఉందని చెప్పారు. కౌరవులు, పాండవుల మధ్య కృష్ణుడి మధ్యవర్తిత్వం విఫలం వల్లే మహాభారత యుద్ధం జరిగిందని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల కారణంగా మధ్యవర్తిత్వ ప్రాధాన్యం భారత్‌లోనూ పెరిగిందని తెలిపారు. మీడియేషన్ బిల్లు రాకవల్ల మధ్యవర్తిత్వం ప్రాధాన్యం మరింత పెరిగిందని వెల్లడించారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ వేగవంతంగా, విశ్వసనీయతతో సాగాలన్నారు. ఉభయపక్షాలకు ఉపయోగకరంగా మధ్యవర్తిత్వ ప్రక్రియ సాగాలని సూచించారు. మధ్యవర్తిత్వంలోనూ కృత్రిమ మేధను భాగం చేస్తున్నారని తెలిపారు. జడ్జిగా తనకు 22 ఏండ్ల అనుభవం ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియేషన్ కేంద్రం ఏర్పాటుపై తాను, జస్టిస్ లావు నాగేశ్వరరావు ఎన్నోసార్లు చర్చించుకున్నామని చెప్పారు. మొదట్లో తాను చిన్న స్థాయిలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటు చేద్దామనుకున్నాని తెలిపారు. కానీ.. జస్టిస్ నాగేశ్వరరావు దాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని, జస్టిస్ హిమకోహ్లి కూడా ఎంతో సహకరించారని వెల్లడించారు. హైదరాబాద్ మీడియేషన్ కేంద్రం ఏర్పాటు వెనుక జస్టిస్ లావు నాగేశ్వరరావు కృషి ఎంతో ఉందన్నారు.

**చోళుల కాలంలోనూ మధ్యవర్తిత్వం: జస్టిస్ హిమ కోహ్లి**

న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం ఓ కీలకమైన అంశమని జస్టిస్ హిమ కోహ్లి అన్నారు. (మిగతా 2లో..)

## దేశ గమనాన్ని మార్చిన ధీరుడు

# పేబాక్ సొసైటీ కార్య దీక్షా పరుడు డా.బిఆర్ అంబేద్కర్...

### స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు



ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పోషించిన పాత్రను ఎప్పటికీ మరువలేమని ,పే బ్యాక్ సొసైటీ కోసం నిర0తరం శ్రమ పడి న మోడల్ మన అంబేద్కర్ అని, పార్స్ నేషనల్ కన్వీనర్ స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డా.కటికల . శివ భాగ్య రావు అన్నారు. మహనీయుడు అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఒంగోలు లో స్థానికపెద్దలలోతో కలసి ఆయనచిత్ర పటానికి పూలమాలలు వేసిఘన నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా డా.కె.శివ భాగ్య రావు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అజ్ఞానాంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని శ్లాఘించారు . ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చి, నేడు అణగారిన





వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు అంబేదర్ తన మేధస్సుతో మధించి న వంకరార్చినవేనని, వారి అడుగుజాలలో నడుస్తూ,పార్స్ ద్వారా రాజ్యాధికారం సాధనకు, బిసి లు ఎక్కుమంది జనాభా ఉన్నందున బిసి సిఎం ను చేయుటకు పార్స్ ద్వారా



కృషి జరుగుచున్నదని, స్నేహ ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవలను సభలో గుర్తుచేశారు. ఆధునిక భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు తన జీవితకాలం పరితపించిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజ అభివృద్ధి కోసం నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.సిద్దోజి రావు ,అంబేద్కర్ ఆహ్వాన కమిటీ పాలేటి . అంబేద్కర్ బాబు,పి.సుమంత్, మెంబెర్స్ మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడే నైతిక విలువ కేసీఆర్‌కు లేదు : కిషన్ రెడ్డి



హైదరాబాద్ :సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వ వనితీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని కిషన్ రెడ్డి అన్నారు. వందరోజుల్లో నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ విశాఖ స్టీల్ ప్లాంట్ పేరుతో గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడే నైతిక విలువ కేసీఆర్‌కు లేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు.రాష్ట్రంలో మూతబడ్డ అన్నీ ఫాక్టరీలు తెరుస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింన కేసీఆర్.. ఇప్పుడు ఎందుకు నోరు మెదపట్లేదో ప్రశ్నించాడు. నాలుగేండ్లయినా బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలుపెట్టలేదని, తొమ్మిదేండ్లయినా హామీలిచ్చిన పనుల్లో ఒక్క కూడా అడుగు ముందుకు పడలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకున్న 19ఏళ్ల రాజస్థాన్ భామ



మణిపూర్ : ప్రతిష్టాత్మక 59వ ఎడిషన్ ఫెమినా మిస్ ఇండియా ఫైనల్ పోటీలు మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కుమన్ లంపక్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు 29 రాష్ట్రాలకు చెందిన భామలు పోటీ పడ్డారు. కాగా ఈ పోటీల్లో రాజస్థాన్‌కు చెందిన 19ఏళ్ల భామ నందినీ గుప్తా గెలిచి ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఢిల్లీకి చెందిన శ్రేయా పూన్జా, మణిపూర్‌కు చెందిన తౌనోజమ్ స్ట్రెలా లువాంగ్‌లు రన్నరప్‌గా నిలిచారు. గత ఏడాది మిస్ ఇండియాగా నిలిచిన సినీశెట్టి, నందినీ గుప్తాకు కిరీటాన్ని తొడిగారు.ఆదివారం రాత్రి అట్ట హాసంగా జరిగిన ఈ వేడుకలకు సినీ తారలతో పాటు పలు రంగానికి చెందిన ప్రముఖులు తరలి వచ్చారు. స్టేజీపై ఆట, పాటలతో హెురెత్తించారు. ఇక కార్తిక్ ఆర్యన్, అనన్య పాండేల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది తెలంగాణ నుంచి ఊర్మిళ చౌహన్, ఆంధ్రప్రదేశ్ నుంచి గోమతి ఈ పోటీల్లో పాల్గొన్నారు. గతేడాది విజేతలు సినీ శెట్టి, రూబల్ షెకావత్, షినతా చౌహాన్, మానస వారణాసి, మాణికా షియోకంద్, మాన్య సింగ్, సుమన్ రావ్ మరియు శివాని జాదవ్ మోహే లెహంగాలు ధరించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు.

# 9 గంటల పాటు విచారణ... కేజ్రీవాల్‌పై ప్రశ్నల వర్షం



ఢిల్లీ : లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విచారణ ముగిసింది. లిక్కర్ స్కామ్ కేసు పై ఆయన్ను సీబీఐ అధికారులు 9 గంటలపాటు విచారించారు. ఏప్రిల్ 16వ తేది ఆదివారం ఉదయం విచారణకు హాజరైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాత్రి 8:30 గంటలకు సీబీఐ ఆఫీసు నుంచి బయటకు వచ్చారు. అనంతరం అక్కడి నుంచి తన నివాసానికి కారులో వెళ్లిపోయారు. అరవింద్ కేజ్రీవాల్ విచారణ నేపథ్యంలో సీబీఐ ఆఫీసు ముందు ఉదయం నుంచి ఆప్ నేతలు..,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఏమేమి ప్రశ్నలు వేశారంటే..

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ ను దాదాపుగా 9 గంటల పాటు సీబీఐ ప్రశ్నించింది. సీఆర్పీసీ 161 కింద లిక్కర్ స్కామ్ పై సీఎం కేజీవాల్ స్టేట్మెంట్ ను సీబీఐ రికార్డ్ చేసుకుంది. ఈ కేసులో కేజ్రీవాల్ ను సాక్షిగానే సీబీఐ ప్రశ్నించింది. ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా కేజ్రీవాల్ ను అధికారులు ప్రశ్నించారు. లిఖిత పూర్వకంగా, మౌలికంగా ఆయన నుంచి సీబీఐ అధికారులు సమాధానాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సీసీ కెమెరా పర్యవేక్షణలో స్టేట్మెంట్ ను అధికారులు రికార్డ్ చేశారు. అయితే లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో జరిగిన అక్రమాలు, కమీషన్ రేట్లను పెంచడం, సీఎంగా కేజీవాల్ పాత్ర గురించి ఆయన్ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు రూ. 100 కోట్ల ముడుపులు, విజయ్ నాయర్, ఇతర నిందితులతో సంబంధాలపై ఆరా తీశారు. మనీష్ సిసోడియా సహా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తీసుకున్న నిర్ణయానికి సీఎం ఆమోదం, సౌత్ గ్రూప్ సంబంధాలు, ఎక్సైజ్ అధికారులు ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా కేజీవాల్ ను అధికారులు ప్రశ్నించారు.

అరెస్ట్ చేయొచ్చన్న ఊహాగానాలు..

సీబీఐ విచారణకు హాజరైన అరవింద్ కేజ్రీవాల్ ను సీబీఐ అరెస్ట్ చేయవచ్చంటూ వార్తలు వినిపించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఆప్ నేతలు పంకజ్ గుప్తా,షెల్లీ ఒబెరాయ్, ఆలే మహమ్మద్ ఇక్బాల్ ఏప్రిల్ 16వ తేదీన ఆదివారం సాయంత్రం అత్యవసరంగా సమావేశమయ్యారు. ఆప్ ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులు, జాతీయ కార్యదర్శులు, పార్టీ నాయకులు కూడా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ ఫోబియాతో బీజేపీ బాధపడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నదని ఆప్ నేతలు విమర్శించారు. అరెస్ట్ అయితే తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లి మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683

## మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన పోల్కంపల్లి(ఎనగల్ గూడెం) గ్రామానికి చెందిన పలువురు నాయకులు



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి:మ ఇబ్రహీంపట్నం మండలం అనుబంధ గ్రామమైన ఏనగల్ గూడెం కి చెందిన పలువురు నాయకులు ఆదివారం మధ్యాహ్నం ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి..రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజలను పబ్బం గడుపుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన లో పూర్తిగా అవినీతి పాలనగా మారిందని అరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కి ప్రజలు విఆర్ఎస్ ఇవ్వడం ఖాయమని అన్నారు.. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉషగల్లా వెంకటేష్, ఈరపట్నం యాదగిరి, మునుగనురు శంకర్, ఈ శ్రీను, మాచర్ల స్వామి, గువ్వల చంటి, మునుగనురు సురేందర్, మాచర్ల అనిల్, శేఖర్, ఎమ్ మదు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు గుండ్ల వెంకటేష్, అశోక్, కూమార్ యాదవ్, గ్రామ శాఖ అద్యక్షులు గూడెం శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ రవి నాయి బ్రాహ్మణ్..ఇబ్రహీంపట్నం మండల్ సోషల్ మీడియా కోర్డినేటర్ పొన్నాల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తనదైన శైలిలో మానవత్వం చాటుకున్న పల్లె గోపాల్ గౌడ్



ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 16 ప్రజా పాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీలోని చింతపల్లిగూడలో వాటర్ పిల్టార్ కోసం సొంత నిధులలు సుమారు లక్ష్యరూపాయలతో నూతన గది కోసం శంఖుస్థాపన చేసిన ఆదిబట్ల మున్సిపాలిటీ బిఆర్ఏస్ పార్టీ సీనియర్ నాయకులు కోఅప్షన్ మెంబర్ పల్లెగోపాల్ గౌడ్, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర



శంకరపట్నం ఏప్రిల్ 16 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో సిబిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో నిర్వహించే పల్లె పల్లెకు సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, గుంటి వేణు, తాంద్ర సదానందం, వెన్న సురేష్ లు పాల్గొన్నారు. ఈనెల 16 నుండి 27 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించే యాత్రలో బిజెపికి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో ఈ యాత్ర సాగనుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజలకు అండగా ఉండేందుకు ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు కిన్నెర మల్లమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కోశాధికారి తాడవేణి రవి, ఏఐటియుసి మండల కార్యదర్శి బాదుల్లా, కార్మిక సంఘం నాయకులు ఆరేపల్లి తిరుపతి, మేకల రవీందర్, పాల్గొన్నారు.

## మధిర డంపింగ్ యార్డ్ కు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



మధిర, ప్రజాపాలన ప్రతినిధి: విషయం తెలుసుకుని వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో డంపింగ్ యార్డ్ వద్దకు చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం. మంటలార్పుతున్న ఫైర్ సిబ్బందికి సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఒంగోలులో వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం



ఒంగోలు ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం . ఆదివారం ఒంగోలు కమ్యూనిటీ హాల్ లోశిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి A.P మీడియా ఇంఛార్జి జి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాల బ్రోచర్ ను పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా. కటికల శివ భాగ్య రావు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతకాల సేకరణ మరియు మెంబర్షిప్ చేయించడంలో వాలంటీర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని, అంతేకాక ఏ రాజకీయ పార్టీ అయినా ఏ కుల సంఘం మీటింగ్ లో అయినా ఏ విధమైన కుటుంబ కార్యక్రమాలలో అయినా వాలంటీర్లు మనస్పూర్తిగా పనిచేస్తే విజయం దానంతట అదే వస్తుందని ఆ విధంగా ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పనిచేస్తే నిర్ణయించుకున్న సమయానికి ఆశించిన ఫలితాలను పొందవచ్చని శిక్షణా తరగతులలో వాలంటీర్లకు ఆయన సూచించారు.





# మధ్యవర్తిత్వ ప్రక్రియ ఉభయపక్షాలకు ఉపయోగకరంగా సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల పరిష్కారం మధ్యవర్తిత్వం ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. చోళుల కాలంలోనూ మధ్యవర్తిత్వం కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేదని చెప్పారు. ఆధునిక కాలంలో కొందరు మీడియేషన్‌ను మెడిటేషన్‌గా కూడా పొరబడుతున్నారని తెలిపారు. మధ్యవర్తులు పరిష్కారం కోసం పార్టీలను ఒత్తిడి చేయరని, సమస్య పరిష్కారం కోసం తగిన వాతావరణం ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో మూడు రకాల మధ్యవర్తిత్వాలు ఉన్నాయని, వాటిలో కోర్ట్ రిఫర్ మీడియేషన్, ప్రైవేటు మీడియేషన్ ముఖ్యమైనవని చెప్పారు.

మధ్యవర్తిత్వ సంస్కృతి పెరగాల్సిన అవసరం ఉంది..

హైదరాబాద్‌లోని మీడియేషన్ కేంద్రం చూసి ఆశ్చర్యపోయానని జస్టిస్ రవీంద్రన్ అన్నారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ హిమ కోహ్లీలను జస్టిస్ ఎన్వీ రమణ ఎందుకు ఎంచుకున్నారో ఈ కేంద్రం చూస్తే అర్థమైందన్నారు. తెలుగు రాష్ట్రాల వ్యక్తిని కాకపోయినా తనకు కూడా జస్టిస్ రమణ భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. మధ్యవర్తిత్వ సంస్కృతి పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు.

## బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలోనే తెలంగాణలోని మైనారిటీల అభివృద్ధి చెందుతున్నారని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సాలం, మాజీ వార్డు సభ్యుడు షబ్బీర్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బజార్ వాడి, సందీప్ నగర్ కాలనీలలో "రంజాన్ తోఫా" (బట్టలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ అహ్మద్, ఎండీ తాజ్, నజీర్, ఎండి ఇమ్రాన్, షాహిద్ హుస్సేన్, మైనార్టీ సోదర సోదరీమణులు,తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 16(ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 1980,81, వ సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్య స్నేహితులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్స్ లో కలుసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయతగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఎదుగుదలకు కారకులైన గురువులు హరిచందర్ రావు, సత్యమూర్తి, జగదీశ్వర్, కిష్టయ్య,లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. 42 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న బాల్య స్నేహితులు తిరిగి కలుసుకోవడంతో బాల్య స్మృతులు గుర్తు చేసుకుని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా 11 మంది స్నేహితులు గురువులు 11 మంది స్నేహితులను గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంతెన మహేష్, మరియాల ఉదయ్ బాబు, రఫీక్, గాడిపెల్లి శ్రీనివాస్ చారి,తిరుమల్ రావు, చంద్రశేఖర్, సుగుణాకర్, పెంద్యాల సురేష్, రావుల మురళి, సంధ్యా, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 15 (ప్రజాపాలన,ప్రతినిది) :పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్





సహదేవరావు అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసి, అరిగేల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు అదనపు కలెక్టర్లు చాహత్ వాజ్పాయ్, రాజేశం తో కలిసి కలెక్టర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతంగా సుఖ సంతోషాలతో పండగలు జరుపుకోవాలన్నారు. పండగలు మతసామరస్యానికి ప్రతీకలని, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా జరుపుకోవాలని,మతసామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసంలో కొనసాగించిన నియమనిష్టలు నిరంతరం సాగించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాగేశ్వర్ రావు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, కెరమేరి వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హైమద్, మైనార్టీ నాయకులు ఫయాజ్ ,మీర్ సాబీర్ అలీ, అబ్దుల్ రెహమాన్, ముషీర్, నజీర్, నిసార్, తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ఇబ్రహింపట్నం ఏప్రిల్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం లోని వివిధ గ్రామాలు, తండాలు నుంచి వివిధ పార్టీల నుంచి 500 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, యువకులు నేడు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, మంచాల మండలం, మంచాల్ లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, దండేటికారు శర్వంజ్ గార్డెన్స్ లో ఈ భారీ చేరికల కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్న నాయకులను, కార్యకర్తలను, యువకులను దండెం రాంరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ.. బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల నియంత పోకడలను వారి పాలనను చూసి ప్రజలతో పాటుగా వారి పార్టీల కార్యకర్తలు




కూడా విసిగిపోయారు, ప్రస్తుతం దేశం మరియు తెలంగాణ రాష్ట్రం బాగుపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అని అందరూ ఒక నిర్ణయానికి వచ్చారు అన్నారు, ఈరోజు 500 మందికి పైగా ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు మరియు యువకులు కాంగ్రెస్ పార్టీ లోకి రావడం శుభసూచకం అన్నారు, ఇటీవల రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర మరియు హాథ్ సే హాథ్ జోడో యాత్రలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగింది, కాంగ్రెస్ పార్టీ ఇవ్వనున్న పథకాలు ప్రజలకు చేరువయ్యాయి అన్నారు, సెంట్రల్ లో రాహుల్ గాంధీ స్టేట్ లో రేవంత్ రెడ్డి వస్తేనే మన బతుకులు మారతాయి అని ఈరోజు స్వతహాగా కాంగ్రెస్ పార్టీ లోకి వారు రావడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరూ ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా ముందుకు రావాలని ఈ నియంత పాలకులను తరిమి కొట్టడంలో హస్తం తో హస్తం కలపాలని పిలుపునిచ్చారు, పార్టీ కార్యకర్తలను అన్ని విధాల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భారీ చేరిక కార్యక్రమంలో నోముల మాజీ సర్పంచ్ ముత్యమయ్య, స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్, నర్సింహా అండ్ టీమ్... ఎల్లమ్మ తండా మాజీ ఉపసర్పంచ్ దేవ నాయక్, జిల్లా కార్యదర్శి సంతోష్ గౌడ్, శివయ్య... లోయపల్లి వెంకటేష్, సురేష్ అండ్ టీమ్... ఎల్లమ్మ తండా రాము, పాపజి అండ్ టీమ్... సత్తి తండా శ్రీకాంత్ అండ్ టీమ్... ఆరుట్ల అశోక్ అండ్ టీమ్... పిసి తండా సురేష్, గోపాల్ అండ్ టీమ్.. బండలేమూర్ నవీన్ అండ్ టీమ్.. లోయపల్లి రాజ్ కుమార్, మహేందర్, సురేష్, మహేష్, నవీన్, సిద్దు, శివాజీ,అంజి, సురేష్, బన్నీ.. చెన్నారెడ్డి గూడ బుగ్గ రాములు అండ్ టీమ్.. మోహన్, నగేష్, రమేష్, శ్రీకాంత్, శంకర్, నగేష్, సాయి దిల్దర్, సాయి చారి, జీవన్, కళ్యాణ్, పిసి తండా క్రాంతి, రవి, గోపాల్, కిషన్,నరేందర్, కృష్ణ, మహేందర్, గణేష్, సాయికుమార్, బాల్ కోటి, సురేష్, శ్రీకాంత్, శివకుమార్,భాస్కర్,రాజు, అశోక్, మంతి, రాజు, సంతోష్, రమేష్, చిన్న, సూర్య, సుమన్, భాస్కర్ పార్టీలో చేరిన బండలేమూర్, పిసి తండా, ఎల్లమ్మ తండా, సత్తి తండా, బొడకొండ గ్రామాలకు చెందిన 300 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు అబ్దుల్లాపూర్ మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, సురకంటి రాజశేఖర్ రెడ్డి, యువజన నాయకులు దేసారం జగన్ మోహన్ గౌడ్, శ్యామ్ రాణా ముదిరాజ్, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ సేవాదళ్ చైర్మన్ రాంబాబు, వార్డ్ మెంబర్ కాంటేకర్ రాహుల్, నర్సింగ్, అక్షయ్, మనీష్, అమీన్, శ్రీకాంత్, మహిళ నాయకురాళు ్ళ, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హిట్టర్స్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 16 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని గురునానక్ కళాశాల సమీపంలో నిర్వాహకులు భాను,మనోజ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన హిట్టర్స్ బాక్స్ క్రికెట్ ఇబ్రహీంపట్నం కేఫ్ ను రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ కుమార్ రెడ్డి(బంటి) స్థానిక నాయకులు,బంటీ యూత్ ఫోర్స్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ కుమార్ రెడ్డి(బంటి) మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్స్ తగ్గించి యువత,విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి తో వివిధ క్రీడలపై మక్కువ పెంచుకోవాలని వారు కోరారు.క్రీడా స్ఫూర్తితో హిట్టర్స్ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడంతో నిర్వాహకులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ ఐకాన్ దగడ్ సాయి ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన అధ్యక్షులు జెర్కొని రాజు, బీ ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్యకుమార్,పి.మహీందర్, గడం రాములు,యూత్ నాయకులు సోపరి కర్ణకర్,డి అరుణ్,బన్ని,సురేష్ రాజు,ఆలం చంటి ముదిరాజ్, మధు, కిట్టు, రాకష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నార గారి. మన్నెమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న మహిళలంతా ఉత్సాహల్లో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంలో నారా గారి. మన్నెమ్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గొప్ప నేత ఈరోజు మనం ఉన్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన మార్గదర్శకంలో ఉంటూ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. భారత రాజ్యాంగాన్ని బడుగు బలహీన వర్గాలకు అందించిన ఘనత ఆ మహనీయందని ఆమె అన్నారు, ఈరోజు భారతదేశంలో రిజర్వేషన్ కల్పించిన మహానేత ఆయన లేకుంటే ఈ దేశం ఏమవునో అని ఆమె ముక్తకంఠంతో ప్రజలకు తెలిపారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఆదర్శ మార్గంగా నిలిచిన మహానేత అని ఈరోజు వరకు ఆ మహనీయుని బాటలోనే నడుస్తున్న రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ గారికి భారత దేశంలోనే దక్కిందని ఆయన ఈరోజు ఉన్నత శిఖరాలలో ఉన్నాడని ఆమె కొనియాడారు,

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా: భోగ శ్రావణి



జగిత్యాల, ఏప్రిల్ 16 (ప్రజపాలన ప్రతినిధి): భారతీయ జనత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జగిత్యాలకు చెందిన మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా: భోగ శ్రావణిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షడు బండి సంజయ్ నియమించినట్లు శ్రావణి తెలిపారు. తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ దర్మపురి అరవింద్ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని జగిత్యాల జిల్లాలో మరింత పటిష్టం చేసి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేస్తు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అమె తెలిపారు.

## గ్రంధాలయానికి విజ్ఞాన పుస్తకాలు అందజేత..



తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా పాలన న్యూస్): తల్లాడలోని గ్రంథాలయానికి విజ్ఞాన పుస్తకాలను ఆదివారం అందించారు. తల్లాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి తేళ్ళూరి రఘు ఆధ్వర్యంలో రాయల తిరుమలయ్య దగ్గర ఉన్న విజ్ఞాన పుస్తకాలను దాతగా సేకరించి గ్రంథాలయానికి అందించారు. నిరుద్యోగులకు కావలసిన సిలబస్ లతోపాటు అన్ని రకాల విజ్ఞాన అన్ని పెంపొందించే పుస్తకాలను అందించారు. వీటిని గ్రంథాలయ పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు తొండపు రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన ప్రోటోకాల్ వివాదం

**భూ సమస్యల పరిష్కారానికి వస్తున్న వారిని దూషిస్తున్న ఎమ్మార్వో**
**ఎంఆర్ఓ వాహెదా ఖాతూన్ను సస్పెండ్ చేయాలి**
**బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూమోల్ల కృష్ణయ్య**



వికారాబాద్ బ్యూరో 16 ఏప్రిల్ ప్రజా పాలన : రంజాన్ కానుకల వితరణలోని ప్రోటోకాల్ వివాదం రోజురోజుకు ముదురుతుంది. రోజులు గడుస్తున్న ప్రోటోకాల్ వివాదం ఇంకా కొనసాగుతున్నది. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్టు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల అంతరంగిక ఆగ్రహావేశాలు అధికారుల తలలపై బండ రాయిలా పడుతుంది. అధికారులు ఎవరి మాట వినాలో ఎవరి మాట వినకూడదో అంతుబట్టక జుట్టు పీక్కుంటున్నారు. అధికార పార్టీలో రెండు వైరీవర్గాలతో అధికారులు ఢీకొనలేక చతికిల పడుతున్నారు. రంజాన్ కానుకల వితరణలోని ప్రోటోకాల్ ను ఆసరాగా చేసుకొని వికారాబాద్ ఎమ్మార్వో వాహెదా ఖాతూన్ పై ఒంటి కాలిపై ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలను రైతులను నాయకులను ఎం ఆర్ ఓ వాహెదా ఖాతూన్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూమోల్ల కృష్ణయ్య ఆరోపించాడు. ఎంఆర్ఓ తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తుంటే ఎంఆర్ఓ మాత్రం అపకీర్తి తెస్తున్నారని ధ్వజమెత్తారు. కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తుంటే క్రింది స్థాయి అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. వికారాబాద్ ఎంఆర్ఓ మాత్రం ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని కృష్ణయ్య మండిపడ్డారు. అధికారులు రాజకీయాలు మాని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కృష్ణయ్య సూచించారు. శనివారం జరిగిన రంజాన్ పండుగ బట్టల పంపిణి కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుల్లపల్లి మంజులను, వైస్ చైర్ పర్సన్ శంషాద్ ముత్తహర్ షరీఫ్ ను, వికారాబాద్ ఎంపీపీ కామిడి చంద్రకళను, వార్డు కౌన్సిలర్ ఫైమీదా బేగంను మహిళలని కూడా చూడకుండా ఎంఆర్ఓ అవమానిచండం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు? ఇలాంటి ఎంఆర్ఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఫేక్ డాక్టర్ల ఆగడాలకు కళ్లెం..!

## నకిలీ ఆర్ఎంపీ వైద్యులపై దృష్టి
## హద్దులు దాటి వైద్యం చేస్తే కేసులు
## వికారాబాద్ జిల్లా ఎస్పీ
## నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్



వికారాబాద్ బ్యూరో 16 ఏప్రిల్ ప్రజా పాలన : జిల్లాలో ఫేక్ డాక్టర్ల ఆగడాలకు కళ్లెం వేసే చర్యలు చేపట్టడం జరిగిందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. నకిలీ వైద్యం అందించే ఆర్ఎంపి వైద్యులపై దృష్టిసారించడం జరిగిందని ఆదివారం ఓ ప్రటకలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ కేవలం ప్రథమ చికిత్స చేసి రోగులను, క్షతగాత్రులను డాక్టర్ ల దగ్గరకు రిఫర్ చేయాల్సిన ఆర్ఎంపి వైద్యులు వారే నేరుగా వైద్యం అందించే సంఘటనలు తమ దృష్టికి వస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎంపి వైద్యులు నిరుపేదలు, గ్రామీణ ప్రజలు, నిరక్ష్యరాసులే లక్ష్యం గా చేసుకొని వారికి వైద్యం అందించడం జరుగుతోందని తెలుస్తుందన్నారు. ఆర్ఎంపి వైద్యులు తమ పరిధిలోని వైద్యం మాత్రమే చేయాలని, హద్దులు దాటి వైద్యం చేసినట్లు అయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు.

**ఇకపై ఫేక్ డాక్టర్ల ఆగడాలు సాగనివ్వం :**

ప్రజలు నకిలీ వైద్యం అందించే వారి పట్ల, ఆర్ఎంపి వైద్యుల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. తమకు చికిత్స చేయడానికి ఆ వైద్యులు అర్హులా? కాదా? అనే విషయం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఏమి తెల్సుకోకుండా నకిలీ వైద్యం ద్వారా చికిత్స చేసుకోవద్దన్నారు. నకిలీ వైద్యం వలన జరిగే కార్యకలాపాల వలన లా ఆర్డర్ సమస్యలు రావడం జరుగుతుందని అన్నారు. కావున నకిలీ వైద్యం అందించే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. తమ ప్రాంతాలలో ఎవరైనా నకిలీ వైద్యులు గాని తమ పరిధి ని మించి వైద్యం అందించే ఆర్ఎంపి వైద్యులు ఉన్నచో పోలీస్ అధికారులకు గాని లేదా డయల్ 100 కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# వాసిరెడ్డి ఇందిరకు ఘన నివాళులు




మధిర ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి: విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి ఉమామహేశ్వరరావు సతీమణి స్వర్గీయ ఇందిర దశదిన కార్యక్రమం ఆదివారంసుందరయ్యనగర్ లోని వారి స్వగృహం లో జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మధిర నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ డా.వాసిరెడ్డి రామనాథం ఈ కార్యక్రమానికి హాజరయి, స్వర్గీయ ఇందిరకి నివాళులర్పంచినారు. తెలుగుదేశం పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, పార్టీ నాయకులు మైనీడి జగన్ మోహన్ రావు, వేమూరి సునీల్, మేడా వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు కుమారుడు రవీంద్ర తదితరులు స్వర్గీయ ఇందిర చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శంకరపట్నం ఏప్రిల్ 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చిటికెన రాజయ్య(67) గత కొద్ది రోజుల క్రితం తన షాపు నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వేగంగా ధూసుకొచ్చిన కారు అతని ఢీ కొట్టింది. చికిత్స నిమిత్తం కరీంనగర్ లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందాడు. పరిస్థితి విషమించడంతో ఆదివారము ఉదయం మరణించినట్టు అతని కొడుకు సురేష్ తెలియజేశాడు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ తెలియజేశారు.

## రానున్నరోజుల్లో జిల్లాలో బీజేపీకి మంచి రోజులు: జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ..



తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా పాలన న్యూస్): రానున్న రోజుల్లో జిల్లాలో బిజెపికి మంచి రోజులు వస్తాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆశాభవ వ్యక్తం చేశారు. ఆదివారం తల్లాడలో పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన భాజపాలోకి పెద్ద సంఖ్యలో యువత, రైతులు మహిళలు అన్ని సామాజిక వర్గాల నుండి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. జిల్లాలో రాజకీయంగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణు కాంత్, నెల్లూరు కోటేశ్వరరావు, దార్ల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఈత చెట్టుపై పిడుగుతో చెలరేగిన మంటలు

**వికారాబాద్ జిల్లాలో ఘటన**
**వీడియో చిత్రీకరించిన స్థానికులు**




వికారాబాద్ బ్యూరో 16 ఏప్రిల్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో పిడుగు పడింది. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి సాయి నగర్లో ఈ సంఘటన చోటు చేసుకుంది. సాయంత్రం తరువాత ఈదురుగాలితో కూడిన భారీ వర్షం ప్రారంభమయ్యింది. వర్షం పడే క్రమంలో భారీ శబ్దం వినిపించింది. కాలనీలోని ఓ ఈతచెట్టు పై పిడుగు పడినట్లు స్థానికులు గుర్తించారు. పిడుగు పాటుతో ఈత చెట్టుపై మంటలు చెలరేగాయి. చెట్టుపై పడిన పిడుగు పాటును స్థానికులు సెల్ ఫోన్లలో వీడియో తీశారు. పిడుగు పడిన తరువాత ఈత చెట్టు పూర్తిగా కాలిపోయింది. మరోవైపు పిడుగు పాటుపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. చెట్టుపై పడింది సరిపోయింది కాని ఇండ్లపై, ప్రజలపై పడి ఉండే భారీ నష్టం జరిగి ఉండేందని ఆందోళన చెందారు. ఇదిలా ఉండగా జిల్లాలో భారీ వర్షాలు, వడగండ్లు కురిసే అవకాశం ఉందని ఇదివరకే వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఎల్లో అలెర్ట్ ను కూడ ప్రకటించారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఆగిర్యాల లో అంబేద్కర్ పూలే క్రికెట్ టోర్నమెంట్ ముగింపు
## కార్యక్రమంలో పాల్గొన్న కొందుర్గ్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు: కొందుర్గు మండలం అగిర్యాల గ్రామంలో డా.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని నిర్వహించిన ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని బహుతులు ప్రధానం చేసిన కొందుర్గు మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ విన్నర్స్: కొందుర్గ్,రన్నర్స్ : బట్టనుపల్లి తండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నమొదటి బహుమతి దాత వీరేశం గుప్త, రెండవ బహుమతి దాత శ్రీనివాస్ రెడ్డి,అగిర్యాల సర్పంచ్ భింసేన, డిప్యూటీ సర్పంచ్ రామక్రిష్ణ, కలం భాయ్, లింగం గౌడ్, గోవింద్, రమేష్, అషం, క్రీడాకారులు, గ్రామస్థుల, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 17, ఏప్రిల్ 2023

# కేరళలో క్రైస్తవుల పట్ల బిజెపి కుయుక్తులు

కేథలిక్ చర్చి అత్యున్నత నేత, కార్డినల్ జార్జి అలెన్ చెర్రీ, ఎర్నాకులం-అంగమలై ఆర్చిడియోస్ ఆర్చిబిషప్‌పై ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు జరుపుతోంది. ఆర్చిడియోస్‌కి చెందిన ఆస్తుల అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆయనపై మనీ లాండరింగ్ కేసును ఇ.డి దాఖలు చేసింది. కఠినమైన విదేశీ విరాళాల నియంత్రణా చట్టాన్ని (ఎఫ్‌సిఆర్‌ఎ) అస్త్రంగా చేసుకోవడం ద్వారా కూడా ఒత్తిడి తెస్తున్నారు. దీని ద్వారా చారిటబుల్, విద్యా సంబంధ కార్యకలాపాల కోసం చర్చిలు అందుకునే విదేశీ నిధులను కోత పెట్టాలని చూస్తున్నారు. ఇటువంటి పద్ధతుల ద్వారా వివిధ చర్చిల నేతలను మెతకపరిచిన తర్వాత, ఇప్పుడు బెదిరింపులతో పాటూ కల్లబొల్లి మాటలు కూడా చెబుతున్నారు. ఈస్టర్ డే నాడు ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీ లోని పవిత్ర హార్ట్ కేథడ్రల్ చర్చిని సందర్శించడం గుర్తించుకోదగ్గ పరిణామం. తొమ్మిదేళ్ళ క్రితం ప్రధాని అయిన దగ్గర నుండి మోడీ చర్చిని సందర్శించడం ఇదే ప్రథమం. అదే రోజు అంటే ఈస్టర్ సండే నాడు బిజెపి నేతలు కూడా వివిధ ప్రాంతాల్లో చర్చి నేతలను కలుసుకున్నారు, వారి ఇళ్ళకు వెళ్ళి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియచేశారు. క్రైస్తవుల పట్ల అకస్మాత్తుగా మారిన ఈ వైఖరి చాలామందిని విస్మయపరిచింది. అయితే ఈ చర్య తీసుకోవడానికి వెనుక గల కారణం, ఉద్దేశ్యాలను కూడా మోడీని సూచనప్రాయంగా తెలిపారు. మూడు ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకుంటున్న మద్దతుదారులను, కార్యకర్తలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ...క్రైస్తవులు ప్రాబల్యంగా వుండే మేఘాలయ, నాగాలాండ్‌లో బిజెపి ఎలా విజయం సాధించిందో వివరించారు. అంటే క్రైస్తవులకు కూడా బిజెపి ఆమోదయోగ్యం అవుతోందనడానికి ఇదొక సంకేతమని చెప్పుకున్నారు. ఇక బిజెపి తదుపరి గురి, లక్ష్యం కేరళనే అని ప్రకటించారు. అసలు మేఘాలయ, నాగాలాండ్‌లో క్రైస్తవుల మద్దతు వుందని చెప్పుకోవడమంతా బూటకం. ఎందుకంటే, మేఘాలయ అసెంబ్లీలో 60 సీట్లకు గాను బిజెపి రెండు సీట్లే గెలుచుకోగలిగింది. నాగాలాండ్‌లో పాలక సంకీర్ణంలో జూనియర్ భాగస్వామిగా వుంది. జనాభాలో ముస్లింలు, క్రైస్తవులు కలిపి 45 శాతం వుండే కేరళలో పెద్దగా విజయం సాధించకపోయినా నిలదొక్కుకునేందుకు బిజెపి తీవ్రంగా యత్నిస్తోంది. ముస్లిం జనాభాలో పెద్దగా పురోగతి సాధించలేమని గ్రహించిన బిజెపి క్రైస్తవుల్లోనైనా కొంత ప్రభావాన్ని చూపగలగాలని భావిస్తోంది. కేరళ జనాభాలో 18 శాతం మంది ముస్లింలే వున్నారు. ఇందుకుగాను, రెండంచెల వ్యూహాన్ని ఆమోదించింది. క్రైస్తవ కమ్యూనిటీలో ముఖ్యంగా కేరళలో సైరో-మలబార్ చర్చిగా చిరపరిచితమైన కేథలిక్ చర్చిలో ముస్లిం వ్యతిరేక భావాలు రెచ్చగొట్టేందుకు యత్నించడం ఇందులో మొదటిది. ఇటీవల కాలంలో, కొంతమంది చర్చి నేతలు లవ్ జిహాద్ గురించి వ్యతిరేకంగా మాట్లాడారు. క్రిస్టియన్ ఫ్రంట్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశారు. ఇది ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహిస్తూ, కొన్ని ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలకు సహకరిస్తోంది. క్రైస్తవులను, ముస్లింలను విభజించడం ద్వారా లబ్ధి పొందాలని బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ ఉబలాటపడుతున్నాయి. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయాలకు అనుగుణంగా లేని ఎవరినైనా బెదిరించి, భయపెట్టి లొంగదీసుకోవడమనేది మోడీ ప్రభుత్వం అనుసరించే, పలుసార్లు ప్రయత్నించి విజయం సాధించిన పద్ధతి. ఇది రెండో వ్యూహం. కేరళలో చర్చి ఆఫ్ సౌత్ ఇండియా మోడరేటర్ బిషప్ ధర్మరాజ్ వంటి చర్చిల్లో వివిధ స్థాయిల్లో వున్న నేతలు, కె.పి.యోహాన్, పాల్ దినకరన్ తదితర మత నేతలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులు ప్రారంభమయ్యాయి. కేథలిక్ చర్చి అత్యున్నత నేత, కార్డినల్ జార్జి అలెన్ చెర్రీ, ఎర్నాకులం-అంగమలై ఆర్చిడియోస్ ఆర్చిబిషప్‌పై ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు జరుపుతోంది. ఆర్చిడియోస్‌కి చెందిన ఆస్తుల అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆయనపై మనీ లాండరింగ్ కేసును ఇ.డి దాఖలు చేసింది. కఠినమైన విదేశీ విరాళాల నియంత్రణా చట్టాన్ని (ఎఫ్‌సిఆర్‌ఎ) అస్త్రంగా చేసుకోవడం ద్వారా కూడా ఒత్తిడి తెస్తున్నారు. దీని ద్వారా చారిటబుల్, విద్యా సంబంధ కార్యకలాపాల కోసం చర్చిలు అందుకునే విదేశీ నిధులను కోత పెట్టాలని చూస్తున్నారు. ఇటువంటి పద్ధతుల ద్వారా వివిధ చర్చిల నేతలను మెతకపరిచిన తర్వాత, ఇప్పుడు బెదిరింపులతో పాటూ కల్లబొల్లి మాటలు కూడా చెబుతున్నారు. కేథడ్రల్ చర్చిని మోడీ సందర్శించడాన్ని, కేరళలో చర్చి నేతలను బిజెపి నేతలు కలుసుకోవడాన్ని ఈ నేపథ్యం నుండే చూడాల్సి వుంది. తడి గుడ్డతో గొంతు కోసే ఈ వైఖరి క్రైస్తవ కమ్యూనిటీలో తాము చొచ్చుకుపోవడానికి ఉపకరిస్తుందని బిజెపి ఆశిస్తోంది. అయితే కేరళలో ఈ సందేహాస్పదమైన పాత్ర మిగిలిన భారతదేశంలో బిజెపి పాలన కింద క్రైస్తవులు ఎదుర్కొంటున్న దానికి పూర్తి భిన్నంగా వుంది. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, క్రైస్తవుల ఆరాధనా స్థలాలపై, క్రైస్తవ కమ్యూనిటీపై 5,82,774 దాడులు చోటుచేసుకున్నాయి. క్రైస్తవులపై హింస, వారి పట్ల శత్రు వైఖరి వంటి వాటికి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతంలోనే వున్నాయి. ముస్లింలు, క్రైస్తవులు ఇరువురూ హిందూ సమాజానికి పరాయివారనేది ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. పైగా ఆర్‌ఎస్‌ఎస్ సంఘ సంచాలక్ ఎం.ఎస్.గోల్వాల్కర్ మూడు అంతర్గత ముప్పులు (ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు) వున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో క్రైస్తవ జనాభా చాలా తక్కువ, దశాబ్దాలుగా ఈ జనాభా కూడా తగ్గుతూ వస్తోంది. 1971లో 2.53 శాతంగా వున్న క్రైస్తవులు, 1991కి వచ్చేసరికి 2.43 శాతానికి తగ్గారు. 2001లో 2.34 శాతంగా వుండగా, 2011లో గత జనాభా లెక్కల్లో 2.30 శాతానికి పడిపోయింది. ఇంత తక్కువ సంఖ్యలో వున్న జనాభా కూడా దేశంలోని పలు ప్రాంతాల్లో ముట్టడికి గురవుతున్నారు. క్రైస్తవులపై దాడులు 2022లో విపరీతంగా పెరిగాయని యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం (యుసిఎఫ్) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. 21 రాష్ట్రాల్లో క్రైస్తవులపై 598 హింసాత్మక కేసులు నమోదయ్యాయి. 2018లో హింసాత్మక సంఘటనలు 292 వుండగా, 2019లో 328 కేసులు నమోదయ్యాయి. కోవిడ్ మహమ్మారి, లాక్‌డౌన్ కారణంగా 2020లో కేసులు తగ్గి 279గా నమోదయ్యాయి. తిరిగి 2021లో ఒక్కసారిగా కేసులు పెరిగి 505కి చేరుకున్నాయి. 2022 చివరి త్రైమాసికంలో చత్తీస్‌గఢ్‌లో క్రైస్తవ ఆదివాసీలపై విస్తృతంగా దాడులు జరిగాయి. ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందిన వివిధ సంఘాలతో ఏర్పడిన జన్‌జాతి సురక్షా మంచ్ పేరుతో క్రైస్తవ వ్యతిరేక విషపూరిత ప్రచారం నిర్వహించబడింది. ఫలితంగా దక్షిణ చత్తీస్‌గఢ్ లోని మూడు జిల్లాల్లో విచ్చలవిడిగా దాడులు, హింస చోటు చేసుకున్నాయి. ఈ హింస, తమపై వివిధ రూపాల్లో అమలవుతున్న సామాజిక బహిష్కరణల కారణంగా వేలాదిమంది క్రైస్తవులు తమ గ్రామాలను వదిలివెళ్ళాల్సి వచ్చింది. చత్తీస్‌గఢ్ లోని క్రైస్తవ గిరిజనుల మీద జరిగిన దాడులపై ఆ ఏరియాల్లో పర్యటించిన సిపిఎం ప్రతినిధి బృందం రూపొందించిన సమగ్ర నివేదిక ప్రచురితమైంది. క్రైస్తవ ఆదివాసీలను ఎస్‌టి రిజర్వేషన్ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని ఆదివాసీ సంఘాలు నిర్వహించిన ప్రచారం నేపథ్యంలోనే చత్తీస్‌గఢ్ లో క్రైస్తవ గిరిజనులపై దాడులను చూడాల్సి వుంది.

# మనిషికి స్వరం దేవుడిచ్చిన వరం

## ( ప్రపంచ స్వర దినోత్సవం సందర్భంగా)

మాట్లాడటం మనిషికి దేవుడిచ్చిన వరం గొప్ప వరం .విభిన్న రీతుల్లో స్వరాలు పలికించే శక్తి సమస్త జీవరాశుల్లో ఒక్క మానవునికే వుంది.మన స్వర పేటిక కేవలం మాటలకే పరిమితం కాదు విచారం సంతోషం ' సంతాపం' కోపం 'శాంతం అసహనం ఆవేశం ఆక్రందన మొన్నగు భావోద్వేగాలను వ్యక్తం చేయటంలో స్వరమే దిట్ట. గాయకులు రాజకీయనాయకులు వ్యాపారవేత్తలు' అధ్యాపకులు 'టివి 'ఆర్టిస్టులు 'డబ్బింగ్ ఆర్టిస్టులు నటి నటులు స్వరం పైననే ఆధారపడి జీవిస్తుంటారు.స్వరం మంచిగా వుంటే అట్లాంటి వారికి డిమాండ్ ఎక్కువగా వుంటుంది. మనిషి స్వరం బాగుంటే తన స్వరం పెట్టుబడిగా ఉత్పాదక వనరుగా ఉపయోగపడి అదాయ సృష్టికి ఉపకరిస్తుంది .సుస్వరమున్న గాయకులు సంగీత ప్రపంచంలో రాణించిన సంఘటనలు కోకొల్లలు వున్నాయి. ముఖ్యంగా గాయకులు ఆంకర్లు 'డబ్బింగ్ 'ఆర్టిస్టులు ఈకోవలోకి వస్తారు. వీరి స్వరవే వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మనిషి తన గొంతుతో మాటలు పలికిస్తూ తనభావాలు ఆలోచనలు ఇతరులకు కమ్యూనికేట్ చేస్తాడు.స్వరం ప్రతి వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. తన స్వరంతో సమాజంలో గుర్తింపు పొందుతాడు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి తెలంగాణ ఉద్యమంలో గాయకులు "ధుంధాం" ద్వారా తమ స్వరంతో పాటలు పాడి ఉద్యమాలను ఉవ్వెత్తున నిర్వహించి జాతి విముక్తి ఉద్యమాల లో గురుతర బాధ్యత నిర్వహించడం గమనార్హం .ప్రజల స్వరం ప్రజల గొంతుకై చరిత్రను సృష్టించింది. కళాకారులు గాయకులు తన సుస్వరంతో పాటలు పాడుతూ తోటి వాళ్ళను మైమరిపిస్తుంటారు.మనిషి గుర్తింపు లో కీలక పాత్ర పోషించే స్వరానికి వున్న ప్రాముఖ్యాన్ని బట్టి ప్రతి యేడాది ఏప్రిల్ 16 ప్రపంచ "స్వర దినోత్సవం " ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు.లిస్వర దినోత్సవం చరిత్రలి స్వర దినోత్సవం జరుపాలనే ఆలోచనను బ్రెజిలియన్ వాయిస్ కేర్ నిపుణులు చేశారు. మొదటి సారి బ్రెజిలియన్ వాయిస్ డే జరిపి తర్వాత యూరప్ లోని మిగతావారిని సంప్రదించి1999 నుండి ప్రపంచ స్వర దినోత్సవం జరుపుతున్నారు. 2002 నుండి అమెరికా ప్రపంచ స్వర దినోత్సవం నిర్వహణలో బాగస్వామైంది .ఈ ఏడాది స్వర దినోత్సవం థీమ్ యువర్ వాయిస్ మ్యాటర్స్‌లి అనేది ఎంపిక చేశారు.1999నుండి ప్రత్యేక థీమ్ తో ఈ దినోత్సవం జరుపుతున్నారు.అమెరికాకు చెందిన అకాడమీ ఆఫ్ వోటరాంగోలాజి కి చెందిన వాయిస్ కమిటీ ఎంపిక చేస్తుంది.దైనందిన జీవితంలో తోటి మనుషులతో భావాలు పంచుకోవడానికి కమ్యూనికేట్ చేయడానికి స్వరం ముఖ్య సాధనంధూమపానం 'మద్యపానం 'శీతల పానీయాలు సేవించి దురలవాట్లతో తమ స్వరాన్ని పోగొట్టు కుంట్టున్నారు. గట్టిగా అరవడం వల్ల స్వర పేటిక దెబ్బతింటుంది. ఈ రోజు స్వరం (వాయిస్ )యొక్క గొప్ప తనము వాయిన్ పరిరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలు ఆహార అలవాట్లు మొన్నగు అంశాల మీద వాయిస్ నిపుణులు వైద్యులు పరిశోధకులు వాయిస్ ఇంప్రూవ్మెంట్ గురించి ప్రచారం అవగాహన కలిగిస్తారు.

స్వర (వాయిస్)సమస్యలు పరిష్కారాలు

స్వర (వాయిస్)సమస్యల్లో ఎక్కువగా వచ్చేది బొంగురు గొంతు సరిగా కమ్యూనికేట్ చేయక పోవడం .మాటలు మధ్యలో ఆగిపోవడం తత్తర పడటం కీచు గొంతు రావడం గాయకుల్లో పాడేటపుడు గొంతు జీరపోవడం ఉచ్చ స్థాయిలో పాడక పోవడం ఎక్కువ టైం స్వరాన్ని స్థిరంగా నిలవక పోవడం. స్వర మార్గం సన్నబడడం .స్వర నాడుల మధ్య పొరలు ఏర్పడడం. మొదలగు సమస్యలు వస్తాయి. 6 యేళ్ల నుండి 14 ఏళ్ల.మధ్య వయసు వున్న పిల్లల్లో గొంతు బొంగురు పోవడం యుక్త వయసు వారిలో మగ.వారిలో ఆడ గొంతు ఆడవారిలో మగ గొంతు ఏర్పడుతుంది కొన్ని హార్మోన్స్ ప్రభావం.వల్ల వస్తె మరికొన్ని ఇన్ఫెక్షన్స్ వల్ల. స్వరంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ

ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం మూడు వారాల కంటే ఎక్కువ బొంగురు గొంతు వుంటే క్యాన్సర్ గా అనుమానించాలి అని విధ్య సర్వేలు చెబుతున్నాయి.

50 నుండి 65 శాతం స్వర సమస్యలను వాయిస్ తెరఫీద్వారా నయం చేసే వీలు ఉంటుంది. స్వర సమస్యలు రాకుండా వుండాలంటే గట్టిగా కేకలు వేయడం మానాలి.గుట్కా ఖైనీ 'తంభాకు'పొగాకు నమలడం మద్యపానం " ధూమపానం గొంతును ప్రభావితం చేసే శీతల పానీయాల లాంటివి సేవించరాదు . కాఫీలకు మొదలగువాటికి దూరంగా వుండాలి .నీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి.అతిశీతల ఉష్ణోగ్రతలకు దూరంగా వుండాలి. స్వర సంరక్షణ జీవన శైలి లో అంతర్భాగం కావాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పౌష్ఠికాహారంతో సంపూర్ణ ఆరోగ్యవిధానాల పట్ల ప్రభుత్వం పౌరసమాజం' స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలు ప్రజల్లో ఆరోగ్య అక్షరాస్యత పరివ్యాప్తిలో క్రియాశీలక పాత్ర పోషించాలి.



**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం**
**కరీంనగర్ 9440245771**

# ఏపీ దయనీయం.. ఇది ఆంధ్రుల మనోగతం



దీనిపై వైసీపీ నాయకుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.అసలు తెలంగాణతో పోల్చుకోగలమా?: వాస్తవానికి అభివృద్ధి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు నకకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం పెంపు, జీవన దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని దయనీయ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొని ఉన్నది. రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష పార్టీలు రెండూ రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర భవిష్యత్‌ను గాలికివదిలేసి తమ సొంత రాజకీయ మనుగడ కోసం కేంద్రంలోని బీజేపీ పెద్దల ప్రాపకం కోసం సాగిలపడుతున్నాయి. బీజేపీ పెద్దల కరుణా కటాక్షాల కోసం పాలకపక్షం వైసీపీ, ప్రతిపక్షం టీడీపీ రెండూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాయి. తెలుగు ప్రజలు ఇప్పుడిప్పుడే ఆ రెండు పార్టీల ద్వంద్వవైఖరిని గ్రహిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే బీఆర్‌ఎస్ పార్టీ ఆంధ్ర ప్రజానీకంలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తున్నది. బీఆర్‌ఎస్ అగ్రనేతల్లో ఒకరైన మంత్రి హరీశ్‌రావు ఏపీలో పాలన గురించి చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు నానా యాగీ చేస్తున్నారు. వాస్తవానికి ఆయన వ్యాఖ్యలు ఏపీలో వాస్తవ పరిస్థితికి దర్పణం పడుతున్నాయి.హరీష్ వ్యాఖ్యలు అక్షర సత్యం: 'ఆంధ్రప్రదేశ్‌లో పాలన ఎలా ఉంది? తెలంగాణలో ఎలా ఉంది? బేరీజు వేసుకోండి. ఆంధ్రలో ఓటు హకు వదలుకొని, తెలంగాణలో ఓటర్లుగా నమోదు కండి' అని కొంతమంది కార్మికులను ఉద్దేశించి తెలంగాణ మంత్రి టీ హరీశ్‌రావు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు ఆంధ్ర ప్రాంతవాసుల మనోభావాలకు అద్దం పట్టాయి. హరీశ్‌రావు వ్యాఖ్యలపై రాజకీయపక్షాలు మినహా సామాన్య ప్రజానీకం మాత్రం ఆయన చెప్పినదాంట్లో తప్పేం లేదని సమర్థిస్తున్నారు. వాస్తవాన్ని గ్రహించకుండా వైసీపీ నాయకులు, మంత్రులు హరీశ్‌రావుపై ఘాటైన విమర్శలు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ అభివృద్ధిపై వైసీపీ నాయకుల వితండవాదనతో ఆంధ్రప్రాంత జన బాహుళ్యం ఏకీభవించలేకపోతున్నది. ప్రమాణాలు స్థాయి అన్నింటిలో తెలంగాణ అగ్రగామిగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ అన్నింటా అధోగతి పాలయి ఉంది. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో కోటి ఆశలతో తెలంగాణ నుంచి స్వస్థలాలకు తిరిగి వచ్చినవారంతా ఇప్పుడు ఉపాధి కరువై కునారిల్లిపోతున్నారు. ఏపీలో నూతనంగా పారిశ్రామిక పెట్టుబడులు రాకపోవటం, ఇప్పటికే ఉన్న పరిశ్రమలు తరలిపోతుండటం, జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నియామకాలు లేకపోవ టం, ఉపాధి అవకాశాలు మృగ్యం కావటం తదితర కారణాలతో నిరుద్యోగం ప్రబలిపోయింది. ప్రధానంగా లక్షల మంది ఉపాధి పొందుతున్న నిర్మాణరంగం కుదేలైపోయింది. దీంతో దాదాపు 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి, అన్నమో రామచంద్రా అంటూ అలమటిస్తున్నారు. వారంతా పొట్ట చేత పట్టుకొని వలసబాట పట్టారు. తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివెళ్లారు. వారి ఉపాధిని పరిగణనలోకి తీసుకొని, వారి సంక్షేమం దృష్ట్యా హరీష్‌రావు ఆ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రనేతల అంచనాలు తలకిందులయ్యాయి: తెలంగాణలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమలు నెలకొల్పేందుకు అనువుగా ఉండటంతో అన్నిరంగాల్లో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఐటీరంగం దేశంలోనే అగ్రగామి గా ఉన్నది. దీంతో కేవలం ఏపీ నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి సాఫ్ట్‌వేర్ నిపుణులు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకున్నది. హైదరాబాద్ పరిసర ప్రాం తాల్లోనూ, ఔటర్ రింగ్‌రోడ్ వెంబడే ఆకాశహర్మ్యాలు వెలిశాయి. లక్షల సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులను దృష్టిలో ఉంచుకొని మే 1న శ్రామిక దినోత్సవాన్ని పురసరించుకొని తెలంగాణ సీఎం కేసీఆర్ ఒక సంక్షేమ పథకాన్ని ప్రకటించనున్నారు. అదే విషయాన్ని మంత్రి హరీష్‌రావు కార్మికుల సమావేశంలో ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ మంత్రులు హరీష్‌రావుపై ధ్వజం ఎత్తకుండా, స్వరాష్ట్రం నుంచి తెలంగాణకు కార్మికులు వలసపోకుండా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించటంపై దృష్టిసారిస్తే బాగుంటుం ది. ఆంధ్రలో ఉపాధి అవకాశాలు కల్పించకుం డా, కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసీ పీ నాయకులు తెలంగాణ మంత్రిపై చేసిన విమర్శలు బెడిసికొట్టాయి.రాజకీయ శూన్యతను బీఆర్‌ఎస్సే పూడ్చగలదన్న ఆశాభావం: ఆంధ్రలో పాలకవర్గ వైఫల్యంపై వైసీపీ నాయకులు భుజాలు తడుముకుంటూ హరీష్‌రావుపై విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ హరీష్‌రావు అన్నదాంట్లో తప్పేం లేదని ఆంధ్రప్రదేశ్‌లో చర్చ జరుగుతున్నది. ఆంధ్రా ప్రజల మనోభావాలనే హరీశ్‌రావు ప్రస్తావిస్తే ఇంతగా ఉలికిపాటు ఎందుకని సాధారణ పౌరులు సైతం ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీల దివాళాకోరుతనం పట్ల ప్రజల్లో తీవ్రస్థాయిలో వ్యతిరేకత నెలకొని ఉన్నది. ఒకరకంగా ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడింది. దానిని భర్తీ చేసేందుకు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచిన తరహాలో కేసీఆర్ ఆంధ్రప్రాంతంపైనా దృష్టిసారించిన పక్షంలో బీఆర్‌ఎస్ ప్రత్యామ్నాయ శక్తిగా రూపుదిద్దుకుంటుందనటంలో ఎలాంటి సందేహం లేదని ఈ ప్రాంత రాజకీయ విశ్లేషకుల అంచనా.ప్రయోజనాలు తాకట్టు: ఏపీలోని అధికార వైసీపీ, విపక్ష టీడీపీలు రెండూ బీజేపీ ప్రాపకం కోసం పోటీ పడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టుపెట్టాయి. ప్రత్యేక హోదా, విశాఖ ఉకు, పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల వంటి కీలక అంశాలు పకనబెట్టి ఎన్నికల్లో గెలుపు ఒక్కటే పరమావధిగా బీజేపీ ముందు మోకరిల్లుతున్న వైనం సామాన్య ప్రజానీకానికి వెగటు పుట్టిస్తున్నది. ఆయా అంశాలపై వైసీపీ, టీడీపీలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్నప్పటికీ కేంద్రాన్ని పల్లెత్తు మాట అనేందుకు సాహసించడం లేదు. రెండు పార్టీల్లో బలహీనతలను ఆసరాగా తీసుకొని ఏపీలో బీజేపీ రాజకీయ క్రీడకు తెరదేసింది. వాస్తవానికి ఏపీలో బీజేపీకి నామమాత్రంగానైనా ఓటు బ్యాంకు లేదు. 2019 ఎన్నికల్లో కేంద్రంలో అధికారం చెలాయిస్తున్నప్పటికీ నోటా కంటే తకువగా ఓట్లు వచ్చాయి. వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీ ఉనికి ప్రశ్నార్థకమే. కమలనాథులు ఆడుతున్న వికృత రాజకీయ క్రీడ బెడిసికొట్టింది.ఒక రాజకీయపార్టీ మరొక పార్టీతో పొత్తు కుదుర్చుకోవటంలో తప్పులేదు. కానీ బీజేపీ ఆ విధంగా చేయకుండా అన్ని పార్టీలతో లోపాయికారీ అవగాహనలు కుదుర్చుకొని వాటిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న సూచనలు కన్పిస్తున్నాయి.తనకు ఆదరణ లేని ప్రాంతాల్లో తన శత్రువులను సైతం తానే సృష్టించుకొని టీమ్‌లుగా చలామణి చేస్తున్నది. అందుకు ఏపీ ఒక ఉదాహరణ. ఏపీలో వైసీపీ, టీడీపీలతో బీజేపీ, బీ టీమ్ బంధాన్ని కొనసాగిస్తున్నది. దక్షిణాదిన బీజేపీని బాహాటంగా ఎదిరించిన కేసీఆర్ రాజకీయ యవనికపై హీరో అయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ వ్యతిరేకశక్తులకు కేసీఆర్ ఎడారిలో ఒయాసిస్‌లా కానవస్తున్నా రు. తెలంగాణ ఉద్యమ సమయంలో సెంటిమెంట్ రగిల్చేందుకు కేసీఆర్ పరుషంగా మాట్లాడినప్పటికీ, తదనంతర పరిణామాల్లో ఆంధ్రా ప్రాంతం వారిని కంటికిరెప్పలా చూసుకుంటున్న విషయాన్ని మరువరాదు. కేసీఆర్ వంటి పోరాటయోధుని అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో నవ్యాంధ్రకు ఎంతైనా ఉన్నది. రాజధాని సైతం లేని అనాథ శిశువులా ఉన్న ఏపీకి చేయూతనిచ్చి, చేయందించి నడిపించగల నాయకుడు ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్ ఒకరే అనటంలో సందేహం లేదు. దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ వ్యతిరేకశక్తులకు కేసీఆర్ ఎడారిలో ఒయాసిస్‌లా కానవస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సెంటిమెంట్ రగిల్చేందుకు కేసీఆర్ పరుషంగా మాట్లాడినప్పటికీ, తదనంతర పరిణామాల్లో ఆంధ్రా ప్రాంతం వారిని కంటికిరెప్పలా చూసుకుంటున్న విషయాన్ని మరువరాదు. కేసీఆర్ వంటి పోరాటయోధుని అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో నవ్యాంధ్రకు ఎంతైనా ఉన్నది.

## జీవితంలో డబ్బుకన్న విలువైనవి

సంకల్పం సంతృప్తి
సంతోషం స్నేహం
సమయం స్పందన
కలలు ఆనందం
కర్తవ్యం కార్యసిద్ధి
ఆరోగ్యం ప్రేమ
అవగాహన ఆదరణ
ఓపిక ఓదార్పు
పలకరింపు పరామర్శ
మనిషికి( మనసుకు)
మహా ఔషదం
సానుభూతితౌజి
స్వస్థత సాంతన
విశ్వసనీయత ఆత్మీయత
ఆప్యాయత భందాలు
అనుబంధాలు అనురాగం
అభిమానం ఆర్ధత
అణుకువ మమత
మానవీయత సౌహార్ద త
సమత సమరసత
సమన్వయం సహనం
సంఘీభావం సమైక్యత
ఔదార్యత ఔన్నత్యం
సమగ్రత సౌభ్రాతృత్వం
ఆత్మస్థైరం ఆత్మగౌరవం
ఆత్మానందం మనోశాంతి
ఉల్లాసం ఉత్సాహం
ప్రోత్సాహం ప్రేరణ
అనుసరణ ఆశీస్సులు
ఇవ్వి మార్కెట్లో లభించవు
మనిషి మనసే వీటికి చిరునామ
ధనం కన్న విలువైనవి
కొంటె దొరకనివి
ప్రకృతి ప్రసాదించినవి
ప్రతి మనిషి జీవిత చరిత్రలో
చిరస్థాయి ప్రభావిత శక్తి కిరణాలు
సహనం సంఘీభావం సేవాభావం
పట్టుదల పరోపకారం ప్రగతిశీలత
విశాలత్వం భవిష్యత్ దర్శనం
జనహితం జనజాగృతి
మానవునిలో దైవత్వం
మానవ జాతికి కావాలి దర్పణం

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ**
**ఎకనామిక్ ఫోరం**
**హైదరాబాద్**

## బెయిల్ పై బిజెపి నాయకుడు ఆత్మరామ్ విడుదల


**బిజెపి సీనియర్ నాయకుడు సతీష్ బాబుకు సన్మానం**



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) బిజెపి పార్టీ జిల్లా నాయకుడు ఆత్మారాం విడుదలైన సందర్భంగా ఆసిఫాబాద్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్,డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకుడు బోనగిరి సతీష్ బాబు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణకుమారి, జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్,కాంద్రే విశాల్, మండల అధ్యక్షులు గణేష్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సుచిత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఆంధ్రుల పెత్తనం వద్దు, తమ ఉద్యోగాలు తమకు కావాలంటూ ప్రజల కోసం పోరాటం చేసి గత పది రోజులుగా జైల్లో ఉండి వచ్చిన అజ్మీర ఆత్మరాం నాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు అక్రమ కేసులు పెడుతూ బిజెపి నాయకుడైన అజ్మీర ఆత్మరాం నాయక్ ను ఎదురుకొక పల్లె పల్లె నా పార్టీ విస్తరించడం చూసి ఏదో ఒక రకంగా అక్రమ కేసులు పీడియాక్టులు పెడతామని బెదిరిస్తూ పార్టీ ఎదుగుదలను కొంతమంది అడ్డుకుంటున్నారని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లను బొంద పెడతారని అన్నారు. 50 మంది మగవాళ్ళ పైన అక్రమ కేసులు పెట్టి ఆసిఫాబాద్ జైలు నుండి ఆదిలాబాద్ జైలుకు తరలించి 41 సిఆర్పి సి కింద నోటీసివ్వాల్సిన కేసులను కూడా రిమాండ్ చేయించి పంపించిన పోలీసు అధికారులు,రాజకీయ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు గోరి కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ కాస్ట్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు మరియు నాయకులు శ్రీధర్, భీమేష్ శేఖర్ చంద్రశేఖర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ ఫ్రీగా యూపీ




మాఫియా, ఉగ్రవాదులు, నేరస్తులకు అడ్డాగా ఉత్తర్ ప్రదేశ్ కొన్ని ఏళ్లపాటు ఉంది. అయితే ప్రస్తుతం ఇది మారుతోంది. గతంలో సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ వాదీ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు గ్యాంగ్ స్టర్లు రాజకీయ నాయకులుగా చలామణి అయ్యారు. తాజాగా నేరసామ్రాజ్యంలో వినిపిస్తున్న అతిక్ అహ్మద్ కూడా గతంలో ఐదుసార్లు సమాజ్ వాదీ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచాడు. అయితే యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వరసగా యూపీ పోలీసులు మాఫియా, గ్యాంగ్ స్టర్లను లేపేస్తున్నారు. క్రైమ్ ఫ్రీ యూపీగా పోలీసులు పనిచేస్తున్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు పోలీస్ ఎన్ కౌంటర్లలో 183 మంది నేరస్తులు మరణించారు. తాజాగా ఈ రోజు గ్యాంగ్ స్టర్ అతిక్ అహ్మద్ కొడుకు అసద్ అహ్మద్ ను పారిపోతున్న సమయంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఎస్టీఎఫ్ టీం మట్టుబెట్టింది.మాఫియాను మట్టి కరిపిస్తున్న యోగి.."ఈ మాఫియాను మట్టి కరిపిస్తా". ఈ ఏడాది ఫిబ్రవరిలో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ మాఫియా డాన్‌లకు ఈ వార్నింగ్ ఇచ్చారు. అలా వార్నింగ్ ఇచ్చిన 50 రోజుల్లోనే మూడు ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25న ఉమేష్ పాల్ హత్య జరిగింది. ఆ తరవాత రెండ్రోజులకే ఈ హత్యతో సంబంధం ఉన్న అర్బాజ్‌ను ఎన్‌కౌంటర్ చేశారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 13న అసద్, గులాంను కూడా కాల్చి పారేశారు. మాఫియాపై జీరో టాలరెన్స్ విధానం అనుసరిస్తోంది యోగి సర్కార్. బెదిరింపులు, హత్యలు లాంటివి చేస్తే కాల్చి పారేస్తాం అని గన్‌తోనే సమాధానమిస్తున్నారు పోలీసులు. ఇప్పటి వరకూ దాదాపు 183 మందిని ఎన్‌కౌంటర్ చేశారు యూపీ పోలీసులు. 2020 నుంచి మాఫియాపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తోంది యోగీ ప్రభుత్వం. 2020లో జులై 10వ తేదీన గ్యాంగ్‌స్టర్ వికాస్ దూబేను కాన్పూర్‌లో ఎన్‌కౌంటర్ చేశారు పోలీసులు. పోలీస్ వాహనంలో తీసుకెళు తుండగా దూబే తప్పించుకోడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో దూబే మృతి చెందాడు. 2020లోనే జులై 25వ తేదీన గ్యాంగ్‌స్టర్ టింకు కపాలాను యూపీ పోలీసులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ఎన్‌కౌంటర్ చేశారు. 2021లో అక్టోబర్ 18న బంగ్లాదేశ్ గ్యాంగ్‌స్టర్ హమ్‌జాను యూపీ పోలీసులు లఖ్‌నవూలో ఎన్‌కౌంటర్ చేశారు. సిద్ధపూర పోలీస్ స్టేషన్‌లో ఓ కానిస్టేబుల్‌ని హత్య చేయడంతో పాటు ఓ పోలీస్‌ను గాయపరిచాడు గ్యాంగ్‌స్టర్ మోతి సింగ్. సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు 2021 ఫిబ్రవరి 21న యూపీ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ఇదే ఏడాది మార్చి 21న ఓ క్రిమినల్‌ని వారణాసిలో కాల్చి పారేశారు. .2022 సెప్టెంబర్ 30న గ్యాంగ్‌స్టర్ వినోద్ కుమార్ సింగ్‌ని కూడా ఇలాగే ఎన్‌కౌంటర్ చేశారు. ఇక లేటెస్ట్‌గా అసద్ అహ్మద్, గులాంను ఎన్‌కౌంటర్ చేశారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం...యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి గ్యాంగ్‌స్టర్‌ల ఎన్‌కౌంటర్‌లు పెరిగాయి. ఈ ఆరేళ్లలో 183 మంది క్రిమినల్స్ ఆట కట్టించారు. 10,713 ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో చనిపోయిన వాళ్లంతా బడా క్రిమినల్సే. 13 రోజులకో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. 23,069 మంది అరెస్ట్ అయ్యారు. 2017 మార్చి 20 నుంచి 2023 మార్చి 6 మధ్య కాలంలో ఈ ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. వీటిలో 15 మంది పోలీసులు కూడా ప్రాణాలు కోల్పోయారు. 2017లో 28 మంది, 2018లో 41 మంది, 2019లో 34 మంది, 2020లో 26 మంది, 2021లో 26 మంది క్రిమినల్స్ పోలీసుల చేతుల్లో ప్రాణాలొదిలారు. ఇకపైనా ఇదే దూకుడుతో ఉండాలని పోలీసులకు చెప్పారు యోగి ఆదిత్యనాథ్. ఆ మధ్య ఇండియా టుడే సర్వేలో దేశంలోనే ది బెస్ట్ సీఎంగా రికార్డుకెక్కారు యోగి ఆదిత్యనాథ్. పని తీరులో ప్రజల ప్రశంసలు అందుకుంటున్న ముఖ్యమంత్రిగానూ నిలిచారు. ఇప్పుడు యూపీలో క్రైమ్ రేట్ తగ్గిస్తూ మరింత పాపులారిటీ సంపాదించుకుంటున్నారు.

# గోధుమల ఎగుమతిపై నిషేధం కొనసాగింపు

ముంబై, ఏప్రిల్ 15, :గోధుమల ఎగుమతిపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించింది. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా దేశీయ మార్కెట్‌లోకి సరఫరా పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలో ద్రవ్యోల్బణం పెరగకుండా చూడడానికి కూడా గోధుమల ఎగుమతులపై నిషేధాన్ని కొనసాగించింది. కేంద్ర ఆహారం, వినియోగదారు వ్యవహారాలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ (ఖతిఎబీబష్ట్ర ఈ మేరకు ప్రకటన చేశారు.వివిధ రాష్ట్రాల్లో గోధుమల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, తొలి వారంలో సేకరణ గణాంకాలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయని పీయూష్ గోయల్ తెలిపారు. అకాల వర్షాలు కురిసినా గోధుమల దిగుబడి బాగానే ఉందని వెల్లడించారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం తప్పనిసరి కాబట్టి, గోధుమల ఎగుమతిపై నిషేధాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రపంచంలో గోధుమలను ఉత్పత్తి చేసే రెండో అతి పెద్ద దేశం భారతదేశం. అయితే, దేశీయ మార్కెట్‌లో గోధుమల అందుబాటులో లేక ధరలు ఒక్కసారిగా పెరగడంతో, గోధుమల ఎగుమతిపై నిషేధం విధిస్తూ 2022 మే నెలలో కేంద్ర ప్రభుత్వం



నిర్ణయం తీసుకుంది. ఆ నిషేధాన్ని ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వస్తోంది.వర్షాల కారణంగా గోధుమ పంటకు నష్టం వాటిల్లడంతో, గోధుమల సేకరణల్లో నాణ్యత నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించింది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, చండీగఢ్ రాష్ట్రాల్లో రైతులకు కోసం నిబంధనల మినహాయింపును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అకాల వర్షాల కారణంగా నీళ్లు నిలిచి గోధుమ పంట దెబ్బతిందని, కాబట్టి పంట కొనుగోళ్లలో నిబంధనలను సడలించాలని రైతులంతా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.2023-24 మార్కెటింగ్ సీజన్‌లో, ఏప్రిల్ 10 వరకు 13.20 లక్షల టన్నుల గోధుమలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. పంజాబ్ నుంచి 1000 టన్నులు, హరియాణా నుంచి 88,000 టన్నుల గోధుమలను సేకరించింది. ఈ రాష్ట్రాల్లో మార్కెట్‌లోకి గోధుమలు పెద్దగా రాకపోవడంతో ప్రస్తుతానికి కొనుగోళ్లు తక్కువగా జరిగాయి. రానున్న రోజుల్లో వేగం పుంజుకునే అవకాశం ఉంది.కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈఅఎ) వెల్లడించిన సమాచారం ప్రకారం... ఆ సంస్థ వద్ద గోధుమ నిల్వలు 6 సంవత్సరాల కనిష్ట స్థాయికి పడిపోయాయి. 2023 ఏప్రిల్ 1 నాటికి, ఈఅఎ గోదాముల్లో గోధుమల ప్రారంభ నిల్వ 83.45 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గింది. సరిగ్గా ఏడాది క్రితం, 2022 ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా గోడౌన్లలో 189.9 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమల నిల్వ ఉంది. ఈఅఎ డేటాను బట్టి. 2022 గోధుమల స్టాక్‌ను, ఇప్పటి స్టాక్‌తో పోలిస్తే, ఈ సంవత్సర కాలంలో నిల్వలు 57 శాతం పైగా తగ్గాయని స్పష్టమవుతుంది. 2021 ఏప్రిల్ 1న గోధుమల నిల్వ 273 లక్షల మెట్రిక్ టన్నులు, 2020 ఏప్రిల్ 1న 247 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. గత 10 సంవత్సరాల్లో, 85 లక్షల మెట్రిక్ టన్నుల కంటే తక్కువ గోధుమల నిల్వలు ఉండడం ఇది రెండోసారి. అంతకుముందు 2017లో ఈ పరిస్థితి కనిపించింది. గత ఏడాది, 2021-22 సీజన్‌లో, 444 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే గతేడాది ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల గోధుమ పంట దెబ్బతినడంతో ప్రభుత్వం 187.92 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను మాత్రమే కొనుగోలు చేయగలిగింది. గత 15 సంవత్సరాలలో ప్రభుత్వ సేకరణలో ఇదే తక్కువ.ఈ ఏడాదిలో కూడా, ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, మార్చిలో అకాల వర్షాలు కురిశాయి. వీటివల్ల పెద్దగా నష్టం లేకపోయినా గోధుమ దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఈ రబీ సీజన్‌లో 341.5 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత రబీ సీజన్‌లో 112.18 మిలియన్ల గోధుమలు దిగుబడులు రావచ్చని అంచనా వేసింది. దేశవ్యాప్తంగా గోధుమల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి.దేశీయ మార్కెట్లో తగినంత సరఫరా ద్వారా గోధుమల ధరలను తగ్గించడం కేంద్ర ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాలు. గోధుమ నిల్వలు తగ్గడంతో గత ఏడాది కాలంలో ధరలు భారీగా పెరిగాయి. దీంతో, గోధుమ పిండితో చేసిన ఆహార పదార్థాల కూడా ఖరీదయ్యాయి. మరొక్క ఏడాది తర్వాత, 2024లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రచారం ఊపందుకునేలోగా, తగినంత సరఫరా ద్వారా దేశీయ మార్కెట్‌లో గోధుమల ధరలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. లేకపోతే అటు ప్రత్యర్థి పక్షాల నుంచి విమర్శలు, ఇటు సామాన్య ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొని రాజకీయంగా నష్టపోయే అవకాశం ఉంది.

# అలా చేస్తే మేలు కన్నా నష్టమే ఎక్కువా?

మన శరీరాన్ని రక్షించే అతి ముఖ్యమైన అంగాల్లో చర్మం ఒకటి. చర్మం మన శరీరపు ఉష్ణోగ్రతలను నియంత్రించటంతో పాటుగా బయట వాతావరణంలో నుంచి దాడిచేసే వైరసలు..బ్యాక్టీరియా వంటి శత్రువుల నుంచి కూడా కాపాడుతుంది. అయితే చర్మం వయస్సుతో పాటు ముడతలు పడుతుంది. బయట ఎండలో తిరిగినప్పుడు నల్లబడుతుంది. వాతావరణంలోని కాలుష్యం వల్ల చర్మంపై నల్లటి లేదా తెల్లటి మచ్చలు కూడా వస్తాయి. వీటిని తొలగించుకోవటానికి చాలా మంది రకరకాల మందులు, క్రీమ్‌లు వాడతారు. అయితే వీటిలో ఉండే రకరకాల రసాయనాల వల్ల చర్మానికి మేలు కన్నా నష్టమే ఎక్కువగా జరుగుతుందని సౌందర్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చర్మాన్ని సంరక్షించుకోవటానికి సహజసిద్ధంగా మనకు లభించే అనేక పదార్థాలున్నాయని వారు పేర్కొంటున్నారు. పొడిచర్మం ఉన్నవారికి వచ్చే కొన్ని చర్మ సమస్యలు వాటికి పరిష్కారమార్గాలు చూద్దాం.

చర్మం పొడిబారిపోవటం...

కొందరికి చర్మం పొడిగా ఉంటుంది. గోరుతో గీస్తే తెల్లటి గీతలు ఏర్పడతాయి. ఇలా గీతలు ఏర్పడ్డాయంటే చర్మంలో అస్సలు తేమ లేనట్లు లెక్క. ఇలాంటి వారు కొబ్బరి నూనెను తప్పనిసరిగా రాసుకోవాలి. కొబ్బరినూనెలో ఉండే ఫ్యాటీ యాసిడ్స్, సహజసిద్ధమైన కొవ్వులు చర్మంపై ఒక పొరను ఏర్పాటు చేస్తాయి. ఈ పొర వల్ల శరీరానికి సహజసిద్ధంగా ఉండే తేమ నిలబడుతుంది. చర్మం బాగా పొడిగా ఉన్న చోట.. లేదా మచ్చలు ఉన్న చోట స్వచ్ఛమైన కొబ్బరినూనెను రాస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

ఎగ్జిమా ఉన్నవారు...

ఎగ్జిమా ఉన్నవారికి విపరీతమైన దురద ఉంటుంది. ఇలా దురద ఉన్నవారు ఓట్‌మీల్‌ను కలిపిన నీటితో స్నానం చేస్తే దురద తగ్గిపోతుంది. లేదా దురద ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ మిశ్రమాన్ని రాసి 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ పద్ధతిలో - ముందుగా ఓట్‌మీల్‌ను గ్రైండర్‌లో వేసి పౌడర్ చేయాలి. ఈ పౌడర్ ఎంత మెత్తగా ఉంటే ఫలితం అంత బావుంటుంది. ఓట్‌మీలే సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది.

తేనెతో...

పొడి చర్మం, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు ఉన్నవారికి తేనె మంచి మందుగా పనిచేస్తుంది. సహజంగా తేనె పట్టు నుంచి తీసిన తేనెను వాడితే- దానిలో ఉండే బ్యాక్టీరియా వల్ల చర్మంలో మార్పులు వస్తాయి. అందువల్ల చర్మంపైన స్వచ్ఛమైన తేనెను ఒక పొరగా పట్టించి.. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగటం వల్ల అనేక ప్రయోజనాలు కనిపిస్తాయి.



# చిట్టితల్లి .... మీ భవిష్యత్తు కోసమే నా పాదయాత్ర: సిఎల్పీ నేత బట్టి విక్రమార్క

**వరదలతో మునిగిపోతే పట్టించుకోని ప్రభుత్వం అవసరమా?**

**సమస్యలు తెలుసుకుంటూ , హామీలు ఇస్తూ కొనసాగిన బట్టి పాదయాత్ర**

**కమీషన్ల కక్కుర్తి కోసమే**

**ఐబి చౌరస్తాలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం**

**విద్య వైద్యం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది.**

**ఇందిరమ్మ రాజ్యం లోనే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని హామీ**



మంచిర్యాల బ్యూరో, 16, ప్రజాపాలన:చిట్టితల్లి మీ భవిష్యత్తు కోసమే నేను పాదయాత్ర చేస్తున్న అంటూ చిన్నారులను ఆప్యాయతతో పలుకరిస్తూ ముందుకు సాగిన సిఎల్పీ నేత బట్టి విక్రమార్క, కేసిఆర్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. భారీ వర్షాల వల్ల వరదలతో ఇండ్లు మునిగిపోయినపుడు బాధితులను ఆదుకుంటా అని హామీ ఇచ్చి ఆతర్వాత పట్టించుకోని కేసిఆర్ ప్రభుత్వం మనకు అవసరమా? అని స్థానికులను ప్రశ్నించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఆదివారం 31వ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రం లో కొనసాగింది. ఐబి చౌరస్తా, వెంకటేశ్వర టాకీస్, వెూర్ మార్కెట్, అంబేద్కర్ విగ్రహం, భారత్ పెట్రోల్ బంక్, వేంపల్లి వద్ద మంగళ హారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

**స్థానిక ఎమ్మెల్యే కమీషన్ల కక్కుర్తి కోసమే**

ఐబి చౌరస్తాలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎత్తివేసి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్న ఆయన గోదావరి ముంపు ప్రాంతంలో మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం చేయడం దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు. విద్య వైద్యం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని పేర్కొన్న ఆయన ఇందిరమ్మ రాజ్యం లోనే ప్రజల ఇబ్బందులు తొలుగుతా యని హామీ ఇచ్చారు.

**మేము ఎట్లా బతకాలి సారు**

బిఏ, బిఈడి చదివిన ఉద్యోగం ఇవ్వరు? వెదురు బొంగులతో కష్టపడి తయారుచేసిన బుట్టలు, చాటలు అమ్ముకునే వృత్తికి ప్రోత్సాహం ఇవ్వరు? మేం ఎట్ల బతకాలి?లి అంటూ పాత మంచిర్యాలకు చెందిన బొల్లం రజిత సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రకు ఎదురొచ్చి తన గోడును వెళ్ళబోసుకున్నది. రోడ్డు పక్కన ఉన్నతన షాపు వద్దకు తీసుకెళ్లి తాను తయారు చేసిన బుట్టలు చూపించారు. అడవి నుంచి వీటిని తయారు చేసుకునే వెదురు బొంగును కూడా ఫారెస్ట్ అధికారులు తీసుకురానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొసైటీలు ఉండేవని వాటి ద్వారా బొంగు సరఫరా చేసేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. 8 ఏళ్లుగా ఉద్యోగం కోసం ఎదురుచూసి.. ఎదురుచూసి ఉపాధ్యాయ నోటిఫికేషన్ రాకపోవడంతో కులవృత్తి చేసుకొని బతుకుతున్నాని ఆమె తెలిపారు. డ్వాక్రా సంఘాల నుంచి రుణాలు ఇవ్వడం లేదా అని భట్టి విక్రమార్క అడగగా పావల వడ్డీ రావట్లేదని సమాధానం చెప్పింది. మీలాంటి బతుకులు బాగు కోసమే తాను పాదయాత్ర చేస్తున్న అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులవృత్తులకు పెద్దపీట వేస్తామని సీఎల్పీ నేత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, స్టానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రావినూతల గ్రామ శాఖ అధ్యక్షుడిగా బోయిన్పల్లి మాధవరావు



బోనకల్ , ఏప్రిల్ 16 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని రావినూతల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శనివారం బోయినపల్లి మాధవరావుని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ , మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు , గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లూరి ప్రేమానందం, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా, టిఆర్ఎస్ నాయకులు పెంటు సాహెబ్, మూడవత్ సైదా, భూక్యా లక్యా, బానోతు కృష్ణ, మల్చూరు, అనుబంధ కమిటీ సభ్యులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## 1999-2000 విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 16. ప్రజాపాలన ప్రతినిధి: ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి 1999-2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పోల్కంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్ధులు ఇబ్రహీం పట్నం లోని వికే కన్వెన్షన్ హాల్ లొ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. ఆట మాటలతో ఉర్రూతలూగించారు. అనంతరము ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్సన్, జగన్ రెడ్డీ, బాల్ రాజు, ఈట శేఖర్, విద్యార్ధులు శ్రీనివాస్, వెంకటేశ్,సత్యనారాయణ, అశోక్, రాజు, సరస్వతి, అనిత, పల్లవి, రజిత, పాల్గోన్నారు,

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 16 ఏప్రిల్ ప్రజా పాలన : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ యందు 1వ తరగతి లో ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత షెడ్యూల్డ్ కులాల కుటుంబాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2.00 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్దులు 01.06.2017 నుండి 31.05.2018 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ (ఫెండ్స్ - 10 కలెక్టరేట్ కార్యాలయంలో పొందగలరు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరఖాస్తు ఫారంకు కులము, ఆదాయం, పుట్టిన తేది ( మున్సిపాలిటీ/తహసిల్దార్) మరియు ఆదార్ ధృవపత్రములు జాతచేసి మే, 1 సమర్పించాలన్నారు. ఇతర పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించగలరు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మేడిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :మధుర చారిటబుల్ ట్రస్ట్ మరియు కిమ్స్ హాస్పిటల్, సాధురం కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నాచారం డివిజన్ బాబా నగర్ సెయింట్ ఏంజెల్స్ హై స్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశ్లేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని, మా ఈ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టుమిషన్లు, అల్లికలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమానాలు విదేశీ చదువులకు ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, మరియు ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ ఆర్ మోహన్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

**జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు**



బోనకల్,ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలోనే ఆదివారం నిర్వహించిన, గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులను గుర్తించి శిక్షణ తరగతులు అందించారని, అలాగే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కూడా గ్రామీణ వైద్యులను గుర్తించి వారికి శిక్షణ తరగతులు ఇచ్చి, నెల నెల కొంత పారితోషికం ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని తెలియజేశారు. అలాగే గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు ప్రజలకు సేవ చేస్తున్నారని, ప్రథమ చికిత్స నడుపుతూ ప్రజలలో మమేకమై ఉంటూ వారు ప్రజలకు అతి దగ్గరగా ఉన్నవారిని గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా య%శీ%గళ గౌతమ్, మండల కార్యదర్శి, పనితి బాలు, గౌరవ సలహాదారు మర్రి కరణం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి క్వాలిఫై డాక్టర్స్ , బ్రీత్ ఆస్పటల్ గోపగాని సురేందర్, వాసల్య హాస్పిటల్ రాజకుమార్, సిఫా హాస్పిటల్, ఆరీష్, రాష్ట్ర కార్యదర్శి రుద్ర గాని ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు జెడి మూర్తి, కార్యదర్శి యస్ కే కాశీం. గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి: ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్ ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న లను కొనుగోలు చేయాలని ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వం చేయాలని రైతులు ఇటీవల కాలంలో పంట నష్టానికి గురై దిగుబడి రాక నాణ్యతలేని మొక్కజొన్నలు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, సాగునీటి సమస్య వలన మొక్కజొన్న పంట దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరిగిందనీ, కనుక మొక్కజొన్నలు అరకొరగా చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను మద్దతు ధర తో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.

## అగ్నిమాపక వార్షికోత్సవం భాగంగా అవగాహన సదస్సు



మధిర ఏప్రిల్ 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుఅగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మధిర అగ్నిమాపక కేంద్రాధికారి శ్రీ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని వందన హాస్పిటల్ నందు ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్, హాస్పటల్ నందు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తప్పించుకునే విధానం, హాస్పటల్ నందు ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు అగ్ని ప్రమాదం నివారించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు, కే చెన్నారావు, బి ఏ రామిరెడ్డి, టి మోహన్ పాల్గొన్నారు.

## కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుబ్బల మంగమ్మ యాత్ర





మధిర రూరల్ ఏప్రిల్ 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుబ్బల మంగమ్మ అమ్మ వారి యాత్ర కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు అందరు ఈరోజు గుబ్బల మంగమ్మ అమ్మ వారి యాత్రకు బయలుదేరారు వెళ్లారు ఈ సందర్భంగా వార్ను మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే వాకర్స్ ఆధ్వర్యంలో గుబ్బల మంగమ్మమ యాత్ర వెళ్తూ ఉంటామని వారు తెలిపారు యాత్ర ప్రతిఒక్కరు కలిసి వెళ్లి ఆ అమ్మవారి దర్శనం చేసుకుని ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యంతో ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులుఅందరూ పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం: బండారి లక్ష్మారెడ్డి




మేడిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సైనిక్ పూరి చౌరస్తాలో ఏర్పాటు చేసినచలివేంద్రాన్ని బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలి వేంద్రలను ఏర్పాటు చేశామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, బీఆర్ఎస్ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్



**బిఎస్. రాములు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మన్**

3. అయినా జన్మస్థానాన్ని బట్టి రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వోద్యోగాలలోని స్థానిక సంస్థలలోని మరియు స్వాధికార సంస్థలలోని ఉద్యోగాలను స్థానికులకు కేటాయించు విధంగా చట్టాలు చేయు అధికారం పార్లమెంటుకు ఉన్నది. ఈ కేటాయింపు ఏదైనా ఒక తరగతికి లేక కొన్ని తరగతుల ఉద్యోగాలకు పరిమితమయి వుండాలి. ఈ కేటాయింపు ఉద్యోగుల నియామకం కంటే ముందు నిర్ణయించబడినవై ఉండాలి.

**ఆర్టికల్ 16(4) ప్రాధాన్యత**

4. అయినప్పటికీ, వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో, అవకాశాలలో ప్రత్యేక కేటాయింపులను ఏర్పరచు అధికారం రాజ్యానికి ఉంది. వెనుకబడిన తరగతుల వారు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగినంతమంది లేనట్లు రాజ్యం అభిప్రాయ పడినపుడు మాత్రమే తదుచితమైన కేటాయింపులను చేయవచ్చు.

4ఎ. అయినప్పటికీ, షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులములకు చెందిన వారికి ప్రభుత్వోద్యోగాల్లో ప్రమోషన్‌లలో కూడా ప్రత్యేక కేటాయింపులను ఏర్పరచు అధికారం రాజ్యానికి ఉంది. ఉన్నత పదవులలో వారికి సీనియారిటి ప్రసాదించు అధికారము కూడా రాజ్యానికి ఉంది. షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాల వారు తగినంత మంది ప్రభుత్వోద్యోగాల్లో లేనట్లు రాజ్యం అభిప్రాయపడినచో తదుచితమైన పదోన్నతులకు అనువైన కేటాయింపులను చేయవచ్చు.

4బి. పైన ఉదహరించిన 4, 4(ఎ)లను అనుసరించి ప్రత్యేకంగా కేటాయించిన స్థానాలు ఏ సంవత్సరములోనైనా భర్తీ కానిచో వాటిని తదుపరి సంవత్సరాల్లో భర్తీ చేయవచ్చు. అట్టి స్థానాల్లో ఏ సంవత్సరములోనైనా భర్తీ చేయవలసిన స్థానాలు కలిపి రిజర్వేషన్ అయ్యే స్థానాలు 50 శాతంకు మించితే ఆ విధంగా పరిగణించుటకు వీలులేదు.

5. అయినప్పటికీ, మతపరమైన సంస్థల నిర్వహణ కొరకు నియమితమయ్యే ఉద్యోగులూ యాజమాన్య హోదాలో ఉండు వారందరూ అదే మతమునకు చెందిన వారై ఉండ వలెననుటకు అభ్యంతరము ఉండరాదు.

(ఈ ఆర్టికల్, లేదా 19వ ఆర్టికల్‌లోని క్లాజు (1) లోని సబ్ క్లాజు (జి)లో ఏమి పేర్కొనబడినప్పటికి, సామాజికంగా మరియు విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పౌరుల అభ్యున్నతి కోసం వారు (for the advancement of any socially and educationally backward classes of citizens) లేక షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల వారి అభ్యున్నతి కోసం ప్రయివేటు విద్యా సంస్థలతో సహా అన్ని విద్యా సంస్థలలో వారి ప్రవేశానికి సంబంధించి చట్ట పూర్వకంగా ప్రత్యేకమైన నిబంధనలను ప్రభుత్వం జారీ చేయవచ్చు. (సదరు విద్యా సంస్థ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందుతున్నా, పొందక పోయినా, ఈ నియమం వర్తిస్తుంది). అయితే, 30వ అధికరణంలో ఉదహరింపబడిన అల్ప సంఖ్యాకుల విద్యా సంస్థలకు ఈ క్లాజు వర్తించదు. (ఈ క్లాజు 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2005లో అదనంగా చేర్చబడింది).

రాజ్యాంగం మొదటి సవరణ ద్వారా 15వ ఆర్టికల్‌కు (4) క్లాజు అదనంగా చేర్చబడింది. అలా విద్యారంగంలో రిజర్వేషన్లకు రక్షణ కల్పించడం జరిగింది. మండల కమిషన్ సిఫారసులను అనుసరించి న్యాయస్థానాల తీర్పుల తదనంతరం కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతుల వారికి 27 శాతం కోటాను రిజర్వేషన్లు కల్పిస్తూ, 2007లో కేంద్ర ప్రభుత్వం యాక్ట్ నెం. 5/2007ను తెచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 3లో వెనుకబడిన తరగతులను సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పౌరులుగా కేంద్ర ప్రభుత్వం చేత గుర్తించబడినవారు అని పేర్కొనడం జరిగింది. రిజర్వేషన్ల కోటాను 69 శాతానికి పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. ఆ చట్టం పేరు తమిళనాడు వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల (విద్యాసంస్థల్లో, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు) చట్టం 1993.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ చట్టానికి రక్షణ కల్పించడానికి, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకుండా చూడడానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. ఈ శాసనాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి 76వ రాజ్యాంగ సవరణ జరిగింది. వీటన్నిటికి ఆర్టికల్ 46 ప్రాతిపదిక. ప్రాథమిక హక్కుల ఆర్టికల్స్ కన్నా 46వ ఆర్టికల్ అధిక ప్రాధాన్యత గల ప్రాథమిక హక్కులకు సంబంధించినది.

**(తరువాయిభాగం రేపటి సంచికలో..)**

# అక్రమ వసూళ్ల కోసం విద్యుత్ వినియోగదారులను వేధిస్తున్న విద్యుత్ అధికారులు

**బాండ్ పేపర్ల పై సంతకాలు చేస్తేనే విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తానని బెదిరింపులు**



బోనకల్, ఏప్రిల్ 16 ప్రజాపాలన ప్రతినిధి:అక్రమ వసూళ్ల కోసం విద్యుత్ అధికారులు విద్యుత్తు వినియోగదారులను వేధిస్తున్న తీరు మండల కేంద్రంలో సంచలనంగా మారింది. వైరా సబ్ డివిజన్లోని బోనకల్ ఏఈ గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావువిద్యుత్ వినియోగదాల నుంచి ఏకంగా 20 రూపాయల బాండ్ పేపర్లపై భవిష్యత్తులో మీటర్లు అడగమనిసంతకాలు పెడితేనే ప్రస్తుతం మీటర్లు మంజూరు చేస్తామని బెదిరించడం విశేషం. మండల కేంద్రానికి చెందిన విద్యుత్ వినియోగదారుడు నిమ్మల రాజశేఖర్ ఒక్కో మీటర్ కు వన్ కిలో వాట్ లోడుతో రెండు మీటర్ల కోసం ఫిబ్రవరి మొదటి వారంలో మీసేవలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆయనకు మీటర్లు మంజూరు చేయకుండా ఏడీఏ రామకృష్ణ రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. ఇప్పటివరకు పదిసార్లు రామకృష్ణను మీటర్ల కోసం రాజశేఖర్ కలిసినా ఫలితం లేకుండా పోయింది. గత రెండు నెలల క్రితమే రాజశేఖర్ ఉండే ప్రాంతంలోనే అధికారులు మూడు విద్యుత్ మీటర్లు మంజూరు చేశారు. కాని రాజశేఖర్ కుఉద్దేశపూర్వకంగా విద్యుత్ మీటర్ మంజూరుచేయకుండా అధికారులు వేధిస్తున్నారు. దీంతో విసుగు చెంది రాజశేఖర్ ఏడిఏ నిర్లక్ష్యపు తీరుపై ఎన్పీడీసీఎల్‌సీఎండీ గోపాలరావుకు శనివారం ఫిర్యాదు చేశారు.అయితే శనివారం సాయంత్రం బోనకల్ ఏఈఉమామహేశ్వరరావు రాజశేఖర్ విద్యుత్ మీటర్ల కోసందరఖాస్తు చేసుకున్న రేకుల షెడ్డు భవనాల వద్దకు వెళ్లిహల్ చల్ చేశారు. భవిష్యత్తులో విద్యుత్ మీటర్లు అడగమని 20 రూపాయలు బాండ్ పేపర్ పై లిఖితపూర్వక వాంగ్మూలం రాసిస్తేనే ప్రస్తుతం రెండు మీటర్లు మంజూరు చేస్తామని ఏ ఈ హుకుం జారీ చేశారు. అందుకు విద్యుత్ వినియోగదారుడు రాజశేఖర్ శనివారం నిరాకరించాడు.కేవలం ఇబ్బందులు పెట్టి నగదు వసూలు చేసేందుకే ఏఈ విద్యుత్తు వినియోదారులను ఇలాంటి బెదిరింపులకు గురి చేస్తున్నారని బోనకల్ వాసులు పేర్కొంటున్నారు.గతంలో బోనకల్ లోని ఖమ్మం రోడ్ లో ఎలాంటి ప్రతిపాదనలు లేకుండానే ఓ కాంప్లెక్స్ కు ఏకంగా ఇదేఏడిఏ 22 మీటర్లు నిబంధనలకు విరుద్ధం గా మంజూరుచేశారు. బోనకల్ లో అనేక ప్రాంతాల్లో ఇష్టానుసారంగాకాంప్లెక్స్ లకు మీటర్లు మంజూరు చేసిన అధికారులకు వన్ కిలో వాట్ తో విద్యుత్ మీటర్లకు అప్లై చేసిన వారికి మాత్రం విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా బాండ్ల పేర్లతో బెదిరించటం విద్యుత్ శాఖ పరువును బజారుపాలు చేస్తుంది. ఏఈ అక్రమ వసూళ్ల కోసమే బాండు రాయాలని బెదిరింపులు పాల్పడ్డారని బోనకల్ ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై దృష్టిసారిస్తారో.... ఇదంతా "మామూలే"నని వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



ఎర్రుపాలెం ఏప్రిల్ 16 ఆదివారం (ప్రజాపాలన ప్రతినిధి )హాత్ సే హాత్ సే జోడు యాత్రలోబ్ భాగంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు .ప్రతి ఇంటికి తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడి యాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ప్రజలకు ఏ విధంగా సహాయ సహకారాలు చేస్తుందో అనేక రకాల హామీలను తెలియపరుస్తూ కరపత్రములు పంచారు .ఇప్పటివరకు అధికారంలో ఉన్న బిజెపి ,టిఆర్ఎస్ పార్టీలు చేసిన మోసం గురించి ప్రజలకు ఇచ్చిన హామీలను మోసపూరితమైన హామీలను తెలియపరుస్తూ ,డోర్ పోస్టులు అతికిస్తూ గడపడానికి ప్రచారం పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు .ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు ,కంచర్ల వెంకట నరసయ్య ,మండలఎస్సి సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, నంద్రు.జనార్దన్, ఉపసర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్, వార్డు సభ్యులు రోశయ్య, దేవరకొండ ఏడుకొండలు , రాజేష్, అయ్యప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన సర్పంచ్ వజ్రమ్మ



ఎర్రుపాలెం ఏప్రిల్ 16 ఆదివారం (ప్రజా పాలన ప్రతినిధి) మండల పరిధిలోని భీమవరం (విద్యానగరం )గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కోట పుల్లమ్మ, లోకేష్ ,వారి కుమార్తె రత్న రోహిణి ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సి ఓ ఈ పరీక్షలో ప్రముఖ గౌరీ దొడ్డి కాలేజీలో సీట్ సాధించిన సందర్భంగా రత్న రోహిణి భీమవరం సర్పంచ్ కోట వజ్రమ్మ, కృష్ణ ,సంయుక్తంగా సన్మానించారు , అదేవిధంగా మామునూరు సర్పంచి మారావత్తులు మోహన్ రావు ,మహాజన సోషలిస్టుపార్టీ మండల కన్వీనర్ మేకల.రమేష్ ,ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి మేకల .వరయ్య ,అరికట్ల బాబురావు ,ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినికి అభినందనలు తెలియజేయడమైనది.

# మోడీజీ మాకు స్కూల్ కట్టించండి

**ప్రధానికి వీడియో సందేశం ఇచ్చిన చిన్నారి**

శ్రీనగర్, ఏప్రిల్ 16, :దేశం ఎంతగా అభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ కొన్ని గ్రామాలు ఇంక వెనకబడే ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చదువుకునేందుకు పాఠశాలలు లేకపోవడంతో పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో పేరుకు పాఠశాలలు ఉన్నా ఉపాధ్యాయులు రావడం లేదు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఉండడం లేదు. ఇక నిత్యం ఉగ్రవాద దాడులతో దద్దరిల్లే జమ్మూ కశ్మీర్ సంగతి చెప్పనక్కర్లేదు. ఇక్కడి పాఠశాలల్లో అసలు విద్యార్థులు ఉండడం లేదు. ఒకవేళ స్కూల్‌కు వచ్చినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. ఈ క్రమంలో 'మా స్కూల్ ను బాగు చేయండి' అంటూ ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలపై సౌకర్యాలపై ఏకరువు పెడుతూ జమ్మూకు చెందిన ఓ చిన్నారి ప్రధాని నరేంద్ర మోడీకి వీడియో సందేశాన్ని పంపింది. తన స్కూల్ దుస్థితిని ఆ వీడియోలో వివరిస్తూ.. మా కోసం మంచి స్కూల్ బిల్డింగ్ కట్టించాలని ప్రధానిని బాలిక కోరింది. దేశం మొత్తం చెప్పింది వినాలని, నా మొర కూడా ఆలకించాలని ఆ పసిపాప విజ్ఞప్తి చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జమ్మూ కశ్మీర్‌లోని కథువా జిల్లా లోహాయ్-మల్హార్ గ్రామానికి చెందిన సీరత్ నాజ్ వీడియోను ఒకరు తన ఫేస్‌బుక్‌లో షేర్ చేయగా.. 2 మిలియన్లకుపైగా వ్యూస్, దాదాపు 1.20 లక్షల లైక్‌లు వచ్చాయి. అలాగే వేలాది కామెంట్లు వచ్చాయి.సుమారు ఐదు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో ఆ బాలిక మొదట తన గురించి పరిచయం చేసుకుంది. ఆ తర్వాత తన పాఠశాల ఆవరణలో నడుస్తూ.. 'మోడీ జీ.. మా స్కూల్‌లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి' అని వేడుకుంది. అలాగే తలుపులు మూసివున్న ఓ గది వైపు ఫోన్ కెమెరాను తిప్పుతూ.. 'ప్రిన్సిపాల్ ఆఫీస్, స్టాఫ్ రూమ్' అని తెలిపింది. ఫ్లోర్లింగ్ ఎంత దారుణంగా ఉందో చూడండి.. దీనిపైనే రోజూ మమ్మల్ని కూర్చోబెడతారు అని క్లాస్ రూంలను చూపించింది. 'సార్.. మా స్కూల్ ఉన్న పెద్ద బిల్డింగ్‌ని మీకు చూపిస్తాను.. గత ఐదేళ్లుగా భవనం ఎంత అపరిశుభ్రంగా ఉందో మీరే చూడండి.. నేను మిమ్మల్ని భవనం లోపలకు తీసుకెళ్తాను.. మా కోసం మంచి స్కూల్ కట్టాలని ప్రాధేపడుతున్నాను.. మురికిగా ఉన్న ఫ్లోర్‌పై కూర్చోవడంతో మా యూనిఫామ్స్ అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. దీంతో అమ్మలు తరచూ మమ్మల్ని తిడుతున్నారు. ఏం చేస్తాం.. ఇక్కడ మాకు కూర్చోవడానికి బెంచీలు కూడా లేవు' అని ఆవేదన వ్యక్తం చేసింది.అక్కడ నుంచి మెట్ల ద్వారా మొదటి ఫ్లోర్‌లోకి వెళ్లిన ఆ చిన్నారి.. అక్కడ పరిస్థితిని మోడీకి చూపించింది. ఆ తర్వాత కిందకు దిగి.. కాంపౌండ్ వాల్ వద్దకు వెళ్లి విరిగిపోయి ఉన్న టాయ్‌లెట్‌ను చూపించింది. ఇక చివరగా.. 'మోడీజీ దయచేసి నా మాట వినండి.. మాకు మంచి స్కూల్ బిల్డింగ్‌ను నిర్మించండి.. నేలపై కూర్చోవాల్సిన అవసరం లేని విధంగా పాఠశాలను నిర్మించండి. మేమంతా బాగా చదువుకుంటాం' అని రిక్వెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# సిఓఈ సెట్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థిని గొల్లమందల ఏక్తా రుక్మిణి కు అభినందనలు



మధిర ఏప్రిల్ 16 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదల చేసిన సీఈవో సెట్ లో ఖమ్మం జిల్లా, మధిర మండలం రొంపిమళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల వెంకటేశ్వర్లు మనవరాలు గొల్లమందల ఏక్తా రుక్మిణి తండ్రి మోహన్ దాస్, బైపిసి గ్రూపులో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే నెంబర్ వన్ కాలేజీ పేరుపొందిన హైదరాబాద్ గౌలిదొడ్డి ఐఐటి కళాశాలలో సీటును సాధించినందుకు గ్రామ ఉపసర్పంచ్ గొల్లమందల సునీత శ్రీనివాసరావు, ప్రజలు మరియు సెంట్ ఫ్రాన్సిస్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# సిపిఐ ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయండి : సిపిఐ పట్టణ మండల సమితి

మధిర ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 14 నుండి 21 వరకూ ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సిపిఐ ప్రజా పోరుయాత్ర మధిర మండలంలోకి 17 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రవేశస్తుందని కావున సిపిఐ ప్రజా పోరుయాత్రలో మధిర మండల పట్టణ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, మందడపు రాణి మధిర మండల కార్యదర్శి, సహాయకార్యదర్శులు ఊట్ల కొండలరావు, చావా మురళి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి: సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




చేవెళ్ల ఏప్రిల్ 16, (ప్రజాపాలన):మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య కు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో అందచేశారు. సి ఐ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడు, చేవెళ్ల నియోజకవర్గం లో శంకర్పల్లి పట్టణ కేంద్రంలో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారని అయినప్పటికీ వారికి చాలీచాలని జీతాలు ఉన్నాయని చాలామందికి సొంత ఇల్లు లేవని కాబట్టి ఎమ్మెల్యే గారు స్పందించి వెంటనే పారిశుధ్య కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు కార్మికులకు సొంత జాగాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రమేష్ కోశాధికారి రాములు ఉపాధ్యక్షులు కృష్ణ శాంతి కుమార్ నరసింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కందికొండ మహేందర్ గౌడ్ ఎన్నిక



చేవెళ్ల ఏప్రిల్ 16, (ప్రజాపాలన):టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కందికొండ మహేందర్ గౌడ్ నియమిస్తూ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ గారు,చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దినేష్ గారు ఒక లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని అధికార పార్టీ ఎలాంటి బెదిరింపులకు గురిచేసిన భయపడేది లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు అలాగే తనకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి




చేవెళ్ల ఏప్రిల్ 16, (ప్రజాపాలన): మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య కు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో అందచేశారు. సి ఐ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడు, చేవెళ్ల నియోజకవర్గం లో శంకర్పల్లి పట్టణ కేంద్రంలో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారని అయినప్పటికీ వారికి చాలీచాలని జీతాలు ఉన్నాయని చాలామందికి సొంత ఇల్లు లేవని కాబట్టి ఎమ్మెల్యే గారు స్పందించి వెంటనే పారిశుధ్య కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు కార్మికులకు సొంత జాగాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రమేష్ కోశాధికారి రాములు ఉపాధ్యక్షులు కృష్ణ శాంతి కుమార్ నరసింహులు పాల్గొన్నారు.




# సమ్మర్ ను మిస్సయిన సూపర్ స్టార్

సూపర్ సీజన్ లో హాలిడే టైమ్ ఎక్కువ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ తర్వాత ఏవైనా పెద్ద సినిమాలు రిలీజ్ అయితే మాత్రం ఎక్కువగా ప్రేక్షకులని థియేటర్స్ కి రప్పించే అవకాశం దొరుకుతుంది. ఈ నేపథ్యంలో కొంత మంది స్టార్ హీరోలు సమ్మర్ టైమ్ లో సినిమా రిలీజ్ ప్లానింగ్స్ పెట్టుకుంటారు. ఆ టైమ్ కి కరెక్ట్ గా వినియోగించుకొని కలెక్షన్స్ కొల్లగొడతారు. ఈ విషయంలో సూపర్ స్టార్ మహేష్ బాబు టాప్ లో ఉన్నారని చెప్పాలి.సమ్మర్ టైమ్ ని మహేష్ బాబు కరెక్ట్ గా ఉపయోగించుకున్నారు. 2018లో భరత్ అనే నేను ఏప్రిల్ 20న రిలీజ్ అయ్యి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇక మూవీ కూడా రికార్డ్ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టింది. వంశీ పైడిపల్లి మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన మహర్షి మూవీ 2019 మే 9న రిలీజ్ అయ్యింది. ఈ మూవీ కూడా రికార్డ్ స్థాయిలో కలెక్షన్స్



రాబట్టిన చిత్రంగా మహేష్ బాబు కెరియర్ లో నిలిచింది.గత ఏడాది పరశురామ్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కిన సర్కారువారిపాట మూవీ మే 12న రిలీజ్ అయ్యి బ్లాక్ బ్లాస్టర్ హిట్ అయ్యింది. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే విధంగా మహేష్ బాబు కెరియర్ ప్లానింగ్ చేసుకుంటున్నారు. తన తండ్రి తరహాలో స్పీడ్ గా కాకుండా ప్రతి ఏడాది ఒక మూవీతో వస్తూ బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటున్నాడు.శ్రీమంతుడు నుంచి సూపర్ స్టార్ కెరియర్ లో వరుసగా ఆరు సక్సెస్ లు ఉండటం విశేషం. ఇప్పుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మూవీ కూడా సూపర్ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇక జక్కన్న దర్శకత్వంలో చేయబోయే సినిమా బ్లాక్ బస్టర్ పక్కా అని ముందే డిసైడ్ చేసేయొచ్చు.అయితే ఈ వేసవి బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ స్టార్ మహేష్ సినిమా లేకపోవడం ఆ లోటు స్పష్టంగా కనిపిస్తుంది అని చెప్పాలి. మహేష్ సినిమా రేంజ్ లో ప్రేక్షకులని ఎంటర్టైన్ చేయగలిగే సినిమా ఒకటి కూడా ఏప్రిల్ లో ఇప్పటి వరకు రాలేదు. మరి నెక్స్ట్ రాబోయే సినిమాలు అయిన ఆశించిన స్థాయిలో సమ్మర్ హిట్ తగ్గిస్తూ ఆడియన్స్ ని రిలాక్స్ ఎంటర్టైన్ చేస్తాయా అనేది చూడాలి.

# తమిళ్ లో "లియో" కి తప్పిన భారీ క్లాష్.!




ప్రస్తుతం కోలీవుడ్ సినిమా నుంచి రాబోతున్న పలు భారీ పాన్ ఇండియా సినిమాల్లో అవైటెడ్ చిత్రం "లియో" కూడా ఒకటి. దళపతి విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాపై మంచి అంచనాలు అయితే నెలకొన్నాయి. మరి ఈ సినిమా అనౌన్స్ చేసినప్పుడే రిలీస్ డేట్ ని కూడా మేకర్స్ లాక్ చేసేసారు.అయితే ఈ సినిమాకి మొదటి నుంచి కూడా మరో మోస్ట్ క్రేజీయెస్ట్ పాన్ ఇండియా సినిమా సూర్య నటిస్తున్న "కంగువ" కూడా వస్తుంది అని స్ట్రాంగ్ టాక్ వచ్చింది. దీనితో ఈ సినిమా రిలీజ్ డేట్ వస్తే కానీ ఏది కన్ఫర్మ్ కాదని తమిళ సినీ వర్గాల్లో ఆసక్తి మొదలైంది. అయితే ఈ బిగ్గెస్ట్ క్లాష్ కి చెక్ పెడుతూ ఈరోజు కంగువ మేకర్స్ అయితే సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అంటూ అనౌన్స్ చేశారు. దీనితో అయితే తమిళ నాడులో "లియో" ఇక చెప్పుకోదగ్గ భారీ కాంపిటేషన్ ఏది లేనట్టే అని చెప్పాలి.


# సుజీత్ వర్క్ కి పవన్ ఫ్యాన్స్ దాసోహం.!




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అయితే మంచి హై లో ఉన్నారని చెప్పాలి. పవన్ తన వరుస సినిమాల్లో బిజీగా ఉన్నారని ఒకటి పక్కన పెడితే ఈ చిత్రాల్లో పవన్ సిసలైన చరిష్మా తన టాలెంట్ కి తగ్గ సినిమాలు కూడా చేస్తున్నారని ఒకో సినిమా పట్ల మంచి ఆసక్తిగా ఉన్నారు. అయితే ఈ చిత్రాల్లో అనౌన్సమెంట్ తో మరింత ఎగ్జైట్ అయ్యిన సినిమా ఏదన్నా ఉంది అంటే అది తన ఫ్యాన్ డైరెక్టర్ సుజీత్ తో అనౌన్స్ చేసిన "ఓజి" అని చెప్పాలి.పవన్ ని ఓ గ్యాంగ్ స్టర్ రోల్ లో చూసేందుకు ఓ రేంజ్ లో ఎగ్జైట్ అయ్యిన ఫ్యాన్స్ అయితే నిన్న రిలీజ్ చేసిన షూటింగ్ గ్లింప్స్ లో సుజీత్ వర్క్ చూసి బాగా ఇంప్రెస్ అయ్యిపోయారు. అసలు పవన్ ని ఏ లెవెల్లో అయితే చూడాలి అనుకున్నారో.. కత్తులు, బాంబులు, గన్నులు, మార్షల్ ఆర్ట్స్ తో కలగలిపిన ఓ పవర్ ప్యాకెడ్ సినిమాని సుజీత్ చేస్తున్నట్టుగా ఈ వీడియోతో కన్ఫర్మ్ అయ్యిపోయింది. దీనితో సుజీత్ మాస్ సంభవం పట్ల అయితే వారు దాసోహం అంటున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ మున్ముందు ఎలా ఉండనుందో చూడాలి.

# కనికరం లేని పవర్ ఫుల్ విలన్ గా ప్రభాస

ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ సిరీస్ చూసిన తర్వాత అందులో హీరో రాఖీ భాయ్ హీరోనా విలన్ అంటే సినిమాలో ఒక డైలాగ్ లో చెప్పినట్లు విలన్ అనే చెప్పాలి. కంప్లీట్ గా నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక వ్యక్తి తన అమ్మ కోరిక తీర్చడానికి మాఫియా ప్రపంచంలోకి ఎలా వచ్చాడు. డాన్ గా ఎలా ఎదిగాడు అనేది కేజీఎఫ్ సిరీస్ లో చూపించారు. ఇప్పుడు ప్రశాంత్ నీల్ ప్రభాస్ తో సలార్ అనే మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే.ఈ మూవీలో కూడా ప్రభాస్ ని కంప్లీట్ నెగిటివ్ షేడ్స్ ఉన్న విలన్ తరహా క్యారెక్టర్ లోనే ఎస్టాబ్లిష్ చేస్తోన్న సంగతి తెలిసిందే. గతంలో సలార్ సినిమాలో తన పాత్ర గురించి ప్రభాస్ ఇంటరెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఫర్మాన్ అనే క్యారెక్టర్ లో సలార్ మూవీలో తాను నటిస్తానని క్లారిటీ ఇచ్చారు.అలాగే ఫాతిమా అనే తల్లి పాత్రలో ఈశ్వరీరావ్ కనిపిస్తారు. ఈ రెండు పాత్రలు కేజీఎఫ్ 2లో చాలా కీలకంగా ఉంటాయనే సంగతి తెలిసిందే.అయితే అందులో ఫర్మాన్ అనే క్యారెక్టర్ ని ప్రశాంత్ నీల్ ఎండ్ చేసేశాడు. మరి ఆ పాత్రతో కొనసాగింపుగా సలార్ ఎలా తీసాడు అనే సందేహం అందరిలో కూడా వస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ సలార్ మీడియాలో వినిపిస్తోంది. మూవీలో ప్రభాస్ దేవా అనే రూట్ లెస్ గ్యాంగ్ స్టార్ పాత్రలో కనిపిస్తాడంట. పెద్ద పెద్ద క్రిమినల్స్ కూడా భయపడే రేంజ్ లో అతని పాత్రని ప్రశాంత్ నీల్ డిజైన్ చేసారంట.అయితే ఈ క్యారెక్టర్ కేజీఎఫ్ సిరీస్ లో ఎక్కడా కూడా కనిపించలేదు. మరి కేజీఎఫ్ ఫ్రాంచైజ్ లోకి సలార్ సినిమాని ప్రశాంత్ నీల్ ఎలా తీసుకొని వస్తాడు అనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. హొంబలే ఫిలిమ్స్ నిర్మాత చెబుతున్న దాని ప్రకారం కేజీఎఫ్ ఫ్రాంచైజ్ యూనివర్స్ లో భాగంగానే సలార్ మూవీని కూడా ప్రశాంత్ నీల్ తెరకెక్కి స్తున్నారు. ఈ ఫ్రాంచైజ్ లో సలార్ 2 మూవీ కూడా ఉంటుందనే ప్రచారం ఉంది. సలార్ 2కి ముందే కేజీఎఫ్ 3 మూవీ ఉండే



అవకాశాలు ఉన్నాయనే మాట వినిపిస్తోంది. ఎన్టీఆర్ తో చేయబోయే సినిమా కూడా కేజీఎఫ్ యూనివర్స్ లో భాగమే అని అందరూ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే సలార్ న్యూ షెడ్యూల్ కోసం ప్రభాస్ మళ్ళీ రెడీ అవుతున్నట్లుగా తెలుస్తోంది.

# మళ్ళీ డ్యూయల్ రోల్ చేయనున్న రామ్ చరణ్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో తండ్రి కొడుకులుగా రెండు భిన్నమైన నేపథ్యంలో ఉన్న పాత్రలలో రామ్ చరణ్ కనిపించబోతున్నాడు. ఇప్పటికే గేమ్ చేంజర్ నుంచి రామ్ చరణ్ క్యారెక్టర్స్ కి సంబంధించిన లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.దీంతో మూవీపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ అయిన తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చేయబోయే సినిమాని చరణ్ సెట్స్ పైకి తీసుకొని వెళ్ళనున్నాడు. రంగస్థలం సినిమాలో కంటే అద్భుతమైన పాత్రని ఈ మూవీలో



చేయబోతున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే ఈ మూవీ గురించి ప్రస్తుతం మరో ఇంటరెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తోంది.ఈ మూవీలో కూడా రామ్ చరణ్ డ్యూయల్ రోల్ లోనే అన్నదమ్ములుగా కనిపిస్తాడంట. కబడ్డీ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథ ఉంటుందంట. అందులో రెండు భిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలలో రామ్ చరణ్ కనిపించనున్నాడు అనే ప్రచారం నడుస్తోంది. ఇక ఈ రెండు పాత్రల కోసం మృణాల్ ఠాకూర్ జాన్వీ కపూర్ ని హీరోయిన్స్ గా తీసుకోవడానికి బుచ్చిబాబు ప్రయత్నాలు చేస్తున్నారంట.అలాగే మూవీ కి ఎఆర్ రెహమాన్ ని మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేసారనే మాట వినిపిస్తోంది. అదే కాని నిజమైతే సుమారు ఏడేళ్ళ తర్వాత మరల రెహమాన్ తెలుగులో మ్యూజిక్ చేసినట్లు అవుతుంది. చివరిగా నాగ చైతన్య సాహసం శ్వాసగా సాగిపో మూవీకి రెహమాన్ సంగీతం అందించారు. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు తమిళ్ భాషలలో ఏక కాలంలో తెరకెక్కింది.దాని తర్వాత ఇప్పుడు ఈ మూవీ ఉండనుంది అని టాక్. మరో వైపు ఈ సినిమాలో ఒక పాత్రలో రామ్ చరణ్ కాళ్ళు లేని వికలాంగుడిగా కూడా కనిపిస్తాడు అని మరో ప్రచారం కూడా వినిపిస్తోంది. ఏది ఏమైనా బుచ్చిబాబు సానా మూవీపై వినిపిస్తోన్న టాక్స్ మాత్రం సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉన్నాయని చెప్పాలి.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# యాక్షన్ సీక్వెన్స్ కి పవన్ గ్రీన్ సిగ్నల్ ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ సినిమా 'హరిహర వీరమల్లు'. అయితే, ఈ సినిమా షూటింగ్ కి ప్రస్తుతం బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ చిత్రం కొత్త షెడ్యూల్ రానున్న సోమవారం నుంచి స్టార్ట్ కానుంది. ఈ షెడ్యూల్ లో యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేయబోతున్నారు. అందుకోసం ఇప్పటికే సారథి స్టూడియోలో చిత్రబృందం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. సినిమాలో క్లైమాక్స్ కి ముందు వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమా మొత్తంలోనే హైలైట్ గా ఉంటుందట.కాగా మొఘల్ కాలం నాటి ఫిక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ఈ మూవీలో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ సినిమాని పాన్ ఇండియా సినిమాగా తీసుకురానున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత ఏ ఎం రత్నం ఈ సినిమాని భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరీ ఈ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989